

కలిసి పుట్టారు..


కలిసే పోయారు!

- రైలు ఢీకొని కవల మృత్యువాత
- మృత్యుశకటంగా మారిన రైలు
- ఆడుకుంటూ వెళ్లి.. అనంత లోకాలకు..
- చెల్లా చెదురుగా పడిన మృతదేహాలు
- నర్సన్నపల్లిలో ఘటన
- కంటతడి పెట్టిన గ్రామస్థులు

..వివరాలు 9లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
20
మంగళవారం 22 ఆగస్టు 2017







ఇదిగో.. అదిగో!

- మూడేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై నాన్చుతున్న ప్రభుత్వం
- ఇప్పటికీ స్పష్టత ఇవ్వని వైనం..
- ప్రకటనలకే పరిమితమవుతున్న టీఆర్ఎస్ సర్కారు
- తప్పని నిరీక్షణ.. నిరాశలో అభ్యర్థులు
- జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు
- విద్యా వలంటీర్లతోనే నెట్టుకొస్తున్న ప్రభుత్వం

.8లో



ఇదిగో డీఎస్సీ.. అదిగో డీఎస్సీ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై నిరుద్యోగ యువతను ఊరిస్తుందే తప్ప నోటిఫికేషన్‌పై స్పష్టమైన ప్రకటన చేయలేకపోతోంది. మూడేళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం నాన్చుతూనే ఉంది. తాజాగా ఈ నెల 17వ తేదీలోగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటన చేసి 10 రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యా వలంటీర్లతోనే నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందలేకపోతోంది.



ఖజానా ఖాళీ!

- మూడేళ్లయినా నయా పైసా నిధులకు నోచుకోని జిల్లా పరిషత్
- మండలాలకు సైతం గ్రాంట్‌లు కరువు
- సీనరేజ్ నిధులూ ప్రభుత్వ ఖాతాల్లోకి
- నిలిచిపోయిన బీఆర్‌జీ నిధులు
- ఉత్సవ విగ్రహాల్లా మారిన జడ్పీటీసీలు
- చైర్మన్ సహా గ్రామాల్లో తిరగలేకపోతున్న సభ్యులు
- ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

20

విద్యార్థుల లెక్క..

పక్కా!



- పాఠశాలలో పిల్లలందరికీ ఆధార్ అనుసంధానం
- ఖచ్చితమైన లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు చర్యలు
- చైల్డ్ ఇన్‌ఫోలో వందశాతం నమోదుకు కృషి
- జిల్లాలో 1257 పాఠశాలలో 1,47,449 మంది విద్యార్థులు
- ఇప్పటివరకు 74శాతం పూర్తి

2 లో

AADHAAR

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

'సీఐఎస్'తో ఆర్టీసీ బలోపేతం

● పీవీ గణపతిరాజు, ఆర్టీసీ డీవీఎం, కామారెడ్డి

సెంట్రల్ ఇంటిగ్రేటేడ్ సిస్టమ్(సీఐఎస్)తో ఆర్టీసీ మరింత బలోపేత మవుతుందని, కామారెడ్డి ఆర్టీసీ డిపోను నష్టాల బాట నుంచి లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు కామారెడ్డి ఆర్టీసీ డీవీఎం గణపతిరాజు అన్నారు. ఆర్టీసీ బస్సులను ఆశ్రయించి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ప్రయాణీకులను కోరారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారిలా..



ఆంధ్రజ్యోతి: ఇటీవలే కామారెడ్డికి వచ్చారు కదా. డిపో గురించి పూర్తిగా అవగాహన వచ్చిందా?

డీవీఎం: మేం చేయాల్సిన పని ఇదే. కామారెడ్డి జిల్లాలోని రెండు డిపోల పరిధిలో పర్యటించాను. జిల్లాపై పూర్తిగా అవగాహన వచ్చింది.

ఆంధ్రజ్యోతి: కామారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న రెండు డిపోలు నష్టాల్లో ఉన్నాయి కదా.. మీరు ఎలాంటి చర్యలు చేపడుతన్నారు...?

డీవీఎం: కామారెడ్డి, బాన్సువాడ డిపోలు ఏటా నష్టాల్లోనే ఉంటుంది. గత యేడాదితో పోల్చితే ఈ యేడాది కామారెడ్డి, బాన్సువాడడిపోలో రూ.60లక్షల వరకు నష్టాన్ని తగ్గించే చర్యలు చేపట్టాం. ఇంకా నష్టాలు తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: నష్టాల నుంచి గట్టేకేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీవీఎం: ఇప్పడికే రోడ్లు ఉన్న ప్రతీ గ్రామానికి పల్లె వెలుగులు నడిచేలా చేస్తున్నాం. ప్రతీ స్టాప్‌లో ఆపేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నాం. ఎక్స్‌ప్రెస్ బస్సులు రూట్లలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. డిపోల కార్యాలయాల పరిధిలో ఆదాయం కోసం నూతన దుకాణాలు ఏర్పాటు చేయబోతున్నాం. కార్మికులకు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సీఐఎస్ నూతన విధానం అంటే ఏమిటీ?

డీవీఎం: సెంట్రల్ ఇంటిగ్రేటేడ్ సిస్టమ్(సీఐఎస్) అనే నూతన విధానాన్ని అమలు చేయబోతున్నాం. ఈ విధానాన్ని బాన్సువాడ డిపోలో మొదటి సారిగా అమలు చేయనున్నాం. డిపో పరిధిలో ఉన్న గ్యారేజీ, మెకానికల్, కార్యాలయం, అకౌంటెంట్, ఇలా అన్ని విభాగాలను ఒకే పరిధిలోకి తీసుకురావడమే ఈ సీఐఎస్ విధానం. ఈ విధానంతో డిపో మరింత అభివృద్ధి చెందుతుంది.

ఆంధ్రజ్యోతి: ఆన్‌లైన్ బస్సు పాసులు మొదటి సారిగా ఈ యేడు అమలు చేశారు. ఈ విధానం ఎలా ఉంది..?

డీవీఎం: కామారెడ్డి జిల్లా పరిధిలో కామారెడ్డిలో 15వేలు, బాన్సువాడలో 13వేలు ఏటా విద్యార్థులకు బస్సు పాసులు ఇస్తున్నాం. ప్రతీ సారి డిపోల చుట్టు తిరుగుతూ భారీ క్యూలతో విద్యార్థులు అవస్థలు పడే వారు. ఆన్‌లైన్ విధానంతో కేవలం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే రెండు రోజుల్లో బస్సు పాసు వారి చేతికి వస్తుంది. ఈవిధానం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పాయి.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో బస్సు సర్వీసులు సరిపోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు?

డీవీఎం: ప్రస్తుతం సరిపడా బస్సులు ఉన్నాయి. ఇంకా 5 ఎక్స్ ప్రెస్ బస్సులు, పల్లెవెలుగులు కూడా వస్తున్నాయి. నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వింజమూరు, ప్రకాశం వైపు బస్సు సర్వీసులు నడుపుతున్నాం.

- కామారెడ్డిటౌన్

జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు

పేరు	హోదా	సెల్ నెంబరు
ఎన్. సత్యనారాయణ	కలెక్టర్	7893005678
సత్తయ్య	జాయింట్ కలెక్టర్	8121772743
ఎన్. శ్వేతారెడ్డి	ఎస్పీ	8332931100
జి. నగేష్‌రెడ్డి	డీఆర్వో	9491036892
మదన్‌మోహన్	విద్యా శాఖాధికారి	9642117801

విద్యార్థుల లెక్క పక్కా!

- విద్యార్థుల ఆధార్ అనుసంధానం
- కచ్చితమైన లెక్కలు తీస్తున్న విద్యాశాఖ
- చైల్డ్ ఇన్ఫోలో వందశాతం నమోదుకు కృషి
- జిల్లాలో 1,257 పాఠశాలలో 1,47,449 మంది విద్యార్థులు
- ఇప్పటివరకు 74శాతం నమోదు పూర్తి



క్యాసంపల్లి ఉన్నత పాఠశాల

కామారెడ్డి: విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. పలువురు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యలో హెచ్చుతగ్గులను చూపిస్తూ నివేదికలు పంపి నిధులను స్వాహా చేస్తున్నారు. బోగస్ లెక్క తేల్చేందుకు, అక్రమాలకు తేర తీసేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొస్తుంది. దీనిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులందరి ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫో అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయిస్తోంది. ఈ నెలాఖరు వరకు అనుసంధానం పూర్తి చేయాలని ఇప్పటికే జేసీ సత్తయ్య పాఠశాల యాజమాన్య సమావేశంలో ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల లెక్కకు కచ్చితత్వమే లేకుండా పోతుంది. దీంతో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. ఈ విధమైన చర్యలతో ప్రభుత్వం లక్ష్యం నేరవేరడంలేదు. అక్కమార్కులు అడ్డంగా ప్రభుత్వ నిధులను మింగేయడంతో లక్ష్యం నీరుగారుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన రాష్ట్ర విద్యాశాఖ ఏకంగా విద్యార్థుల సంఖ్యలో కచ్చితత్వాన్ని తీసుకురావాలని నిర్ణయించింది.

74శాతం పూర్తి..

కామారెడ్డి జిల్లాలో 1257 పాఠశాలలున్నాయి. వీటన్నింటిలో 1,47,449 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరి వివరాలు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో ఆధార్ నమోదు చేయాలని ఆదేశాలున్నాయి. ఇప్పటివరకు 1,05,220 మంది విద్యార్థుల వివరాలు చైల్డ్ ఇన్ఫోలో నమోదైయ్యాయి. వీరి ఆధార్ వివరాలు మాత్రమే నమోదు చేశారు. అంటే 74 శాతం మాత్రమే ఆధార్ నమోదు పూర్తయింది. మిగిలిన విద్యార్థుల వివరాలను ఈ నెలాఖరులోగా నమోదు చేయాలని విద్యాశాఖ అధికారులు గడువు ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులు లేకున్నా కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉన్నట్లు లెక్కలు చుపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధార్ అనుసంధానం పూర్తయిన తర్వాత ఏఏ పాఠశాల నుంచి విద్యార్థుల సంఖ్యను పెంచి చూపారో సులువుగా తెలిసే అవకాశం ఉంది. దొంగ లెక్కలన్నీ కొద్ది రోజుల్లోనే బట్టబయలు కానున్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులను వేరే ప్రాంతానికి బదిలీ చేస్తారని విద్యార్థుల సంఖ్యను పెంచి చూపేవారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్లు లెక్కల్లో చూపుతున్నారు.

గడువులోగా పూర్తి చేయాలి..

- మదన్‌మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి, కామారెడ్డి

జిల్లాలోని విద్యార్థుల వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేసి చైల్డ్ ఇన్ఫోలో అప్‌డేట్ చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చాం. ప్రైవేట్ పాఠశాల ల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదు. ఆధార్ అనుసంధానంతో విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో పాటు నిధుల వ్యయం పారదర్శకంగా ఉంటుంది. వందశాతం నమోదుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి.

ప్రభుత్వ ఆశయానికి ఊపిరి..

విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యాశాఖలో ప్రభుత్వం పలు సంక్షేమపథకాలను అమలు చేస్తోంది. కొందరు ప్రధానోపాధ్యాయులు ఇదే అదనుగా భావించి విద్యార్థుల సంఖ్యలో హెచ్చుతగ్గుల నివేదికలు పంపడంతో ప్రభుత్వం ఏటా నిధులను విడుదల చేస్తోంది. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండేందుకు యూడైస్ చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల ఆధార్ వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జేసీ ఆదేశం..

యూడైస్ చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ అనుసంధానం వందశాతం పూర్తి చేయాలని 8న నిర్వహించిన పాఠశాల యాజమాన్యాల సమావేశంలో జాయింట్ కలెక్టర్ సత్తయ్య ఆదేశించారు. కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల చివరిలోగా ఆధార్ అనుసంధానం చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దుకు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని జేసీ హెచ్చరించారు.

కలెక్టర్‌గారూ.. ఇదిగో సాక్ష్యం!

● డుమ్మా అధికారులపై చర్యలు తీసుకుంటారా ?



నసురుల్లాబాదు ప్రజావాణి కార్యక్రమంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

బీర్కూర్: ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం క్షేత్రస్థాయిలో మూగబోతోంది. కార్యక్రమానికి హాజరు కావాల్సిన వివిధ శాఖల అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఫిర్యాదులు చేసేందుకు వచ్చిన ప్రజలు కార్యాలయాల్లో అధికారులు ఎవ్వరు లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. సోమవారం 11 గంటలు దాటినా నసురుల్లాబాదు మండలకేంద్రంలోని తహశీల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులెవ్వరు హాజరు కాలేదు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఒక్కొక్కరుగా వచ్చి సంతకాలు పెట్టి తిరుగు ప్రయాణమయ్యారు. కలెక్టర్ వెంటనే స్పందించి డుమ్మా అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఉదయం ప్రజావాణి కార్యక్రమాన్ని కవరేజ్ చేయడానికి వెళ్లిన 'ఆంధ్రజ్యోతి'కి ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.

ఆధ్యాత్మికం

ఓంకారం విశిష్టత ఏమిటీ?

కామారెడ్డిటౌన్: ఓం అన్నది మంత్రం కాదు... మత సంబంధమైనది అసలే కాదు... వేదాలతో నిక్షిప్తమైన ఓంకార నాదం మావన ఆరోగ్య రహస్యానికి ఒక సూత్రం. ప్రాచీన కాలంలో రుషులు వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకుని ఉపవాస దీక్షలతో కూడా ఆరోగ్యవంతులుగా ఉండేవారు. విదేశాల్లోని అనేక యూనివర్సిటీల్లో ఓంకారనాదంపై జరిపిన పరిశోధనలో ఓంకారం మృత్యుంజయ జపం అని తేలింది. నాభిలోంచి లయబద్ధంగా ఓంకార పదాన్ని పలకగలిగితే ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుంది. ఓంకారాన్ని పదిహేను నిమిషాల పాటు ఉచ్చరించగలిగితే రక్తపోటు తగ్గుతుందట.

లీడర్ వాయిస్

ఏప్రిల్ నుంచి రావాల్సిన పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి

కామారెడ్డిటౌన్: ఏప్రిల్ 2017 నుంచి రావాల్సిన పే స్కేల్ వెంటనే అమలు జరగాలి. ఇప్పడి వరకు జాప్యమైనందున 30శాతం ఐఆర్ ఇవ్వాలి. అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణాను అరికట్టాలి. అద్దె బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను పెంచాలి. డబుల్ డ్యూటీల పేరిట అధికారులు వేదింపులు మానుకోవాలి. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా డీజిల్ మీద పెరిగే రేటును ప్రభుత్వమే భరించాలి. ఎంటీడబ్ల్యూ చట్టం ప్రకారం డబుల్ డ్యూటీకి డబుల్ వేజేస్ ఇవ్వాలి. తమ 27 డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.



- వీడీ దాస్, ఎంప్లాయీస్ యూనియన్, జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజావాణికి 96 వినతులు

- ఇక నుంచి జనహిత ఫిర్యాదు కేంద్రంలో నమోదు చేయాలి
- కలెక్టర్ సత్యనారాయణ



కలెక్టరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

కామారెడ్డి: కామారెడ్డి జనహిత భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పలు సమస్యలపై 96 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమస్యలపై రెవెన్యూ శాఖకు చెందిన సమస్యలపై 34 మంది పంచాయతీ రాజ్‌శాఖకు చెందిన సమస్యలపై 13 మంది, విద్య, పించన్లు, రుణాలు వంటి సమస్యలపై 49 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ స్వయంగాదరఖాస్తులను తీసుకున్నారు. ఇక నుంచి ప్రజల సమస్యలు జనహిత ఫిర్యాదుల కేంద్రం ద్వారా నమోదు అవుతాయని జిల్లా ప్రజలు జనహిత పిర్యాదు కేంద్రం ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఫిర్యాదులపై సంబందిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు పలు రకాలుగా పిర్యాదలు కేంద్రానికి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇవ్వడం ద్వారా వాట్సప్, ఈమేయిల్ ద్వారా, మొబైల్ యాప్ ద్వారా డైరెక్ట్ వేబ్ పోర్టల్ ద్వారా జిల్లా ప్రజలు సెల్:9494181920 ద్వారా పంపవచ్చని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాల, జిల్లా గిరిజన సంక్షేమాధికారి గంగాధర్, జిల్లా మహిళ అభివృద్ధి అధికారి రాధమ్మ, జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి అంజయ్య, బీసీ సంక్షేమ జిల్లా అధికారి దేవిదాస్, మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి సోమేశ్వర్, జనహిత టెక్నికల్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి..

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ సోమవారం జిల్లా అధికారులను అదేశించారు. జనహిత సమావేశం హాల్‌లో జిల్లా అధికారులతో వివిధ శాఖల పని తీరుపై సమిక్షించారు. జిల్లాలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు తమ శాఖలపై వచ్చిన ఫిర్యాదులను తప్పని సరిగా జనహిత ఫిర్యాదుల పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా సంబంధిత ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో పారదర్శకంగా కనబడుతుందని తెలిపారు. గతంలో నమోదు చేయకుండా ఉన్నవి కూడా ఇప్పుడు నమోదు చేయాలని తెలిపారు. హరితహారం పై మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. జీయో ట్యాగింగ్ పూర్తి చేయాలని మొక్కలకు రక్షణగా పెన్సింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని అదేశించారు. ఓడీఎఫ్ గురించి మాట్లాడుతూ మూడు ఫేజ్‌లలో మొదటి ఫేజ్ వెంటనే పూర్తి చేసుకొని రెండవ ఫేజ్‌లోకి వెళ్లాలని, అక్టోబర్ 2లోగానే అన్ని గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలని తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను అదేశించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

శిథిలావస్థ హాస్టళ్లపై స్పందించిన అధికారులు

- ఎల్లారెడ్డిలోని హాస్టల్ స్థితిపై నివేదిక కోరిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి
- నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నామని వెల్లడి

ఎల్లారెడ్డి టౌన్ : ఆంధ్రజ్యోతి మినీలో సోమవారం ప్రభురితమైన 'హాస్టళ్లు శిథిలమైనా.. పట్టని సర్కార్' కథనానికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి స్పందించారు. సోమవారం ఎల్లారెడ్డిలోని ఎస్సీవసతీ గృహం వార్డెన్‌కు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అంజయ్య ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రస్తుతం వసతిగృహంలో నెలకొన్న సమస్యలు, శిథిలావస్థకు చేరిన హాస్టల్ గురించి పూర్తి నివేధికను తయారు చేసుకొని వెంటనే జిల్లా కార్యాలయానికి రావాల్సిందిగా ఆదేశించడంతో హాస్టల్ వార్డెన్ విఠల్ నివేదికను తీసుకొని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అంజయ్యకు నివేధికను అందజేసినట్లు ఆంధ్రజ్యోతితో తెలిపారు. ఈ నివేధికను జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు అందజేసి హాస్టల్ బిల్డింగ్ సమస్య తీవ్రతను వివరించనున్నట్లు తెలిపారు.

దొరకని వ్యక్తి ఆచూకీ.. రెస్క్యూ టీం ముమ్మర గాలింపు



గుజ్జుల్ డ్యాంలో దేవిసింగ్ ఆచూకీ కోసం గాలిస్తున్న రెస్క్యూటీం

గాంధారి: గత 2 రోజుల క్రితం గుజ్జుల్ తండా, లొంకతండా మధ్యలోని గుజ్జుల్ వాగులో శనివారం రాత్రి వరద ప్రవాహానికి ద్విచక్రవాహనంతో సహా కొట్టుకుపోయిన లొంకతండాకు చెందిన దేవీసింగ్ ఆచూకీ సోమవారం కూడా లభించలేదు. ప్రభుత్వం రెస్క్ టీంతోని గుజ్జుల్ డ్యాంలో గాలింపు చర్యలు చేపట్టారు. అయిన దేవీసింగ్ ఆచూకీ మాత్రం ఏ మాత్రం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, బందువులు అందోళన చెందుతున్నారు. దేవీసింగ్ వరద ప్రవాహానికి గురై 3 రోజలు గడుస్తున్న దేవిసింగ్ ఆచూకి మాత్రం లభ్యం కాలేదు. వాగు పక్కనే ద్విచక్ర వాహనం దొరికింది కాని దేవీసింగ్ ఆచూకి దొరకకపోవడంతో రెండు రోజులుగా రెస్క్యూ టీం సభ్యులు గుజ్జుల్ డ్యాంలో గాలింపు చర్యలు వేగవంతం చేశారు. తహసీల్దార్ లక్ష్మణ్ గాంధారి పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. డ్యాం వద్దనే కుటుంబ సభ్యులు దేవిసింగ్ కోసం కన్నీంటి పర్యాంతమయ్యారు. గాంధారి మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్దార్ సింగ్ ప్రభుత్వం ఇంకా ప్రత్యేక చొరవ చూపి దేవిసింగ్ ఆచూకీని కనిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం దేవిసింగ్ కుటుంబాన్ని అదుకోవాలని ఆయన అన్నారు. దుర్గం గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్ నరేందర్, మోజిరాంనాయక్, బసంత్‌రావు, ప్రేమ్‌సింగ్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, అక్కడే పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

'వసతి గృహాల్లో కిచెన్ షెడ్‌లు ఏర్పాటు చేసుకోవాలి'

సదాశివనగర్ రూరల్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కిచెన్ షెడ్‌లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాశాఖ అధికారి దేవీదాస్ అన్నారు. సోమవారం మండలంలోని బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేస్తున్న కిచెన్‌షెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న స్థలాన్ని చదును చేసుకోని చెరువుల మట్టి వేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేసుకున్నట్లయితే విద్యార్థులకు ఆరోగ్యకరమైన కూరగాయలు అందుతాయని అన్నారు. హాస్టల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో హాస్టల్ అవరణలో అన్ని రకాల కూరగాయాల సాగు కోసం కిచెన్‌షెడ్‌లు ఏర్పాటు చేసి వాటి నుంచి విద్యార్థులకు అందాల్సిన కూరగాయలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హాస్టల్ పరిసరాలను, విద్యార్థుల గదులను శుభ్రంగా ఉంచి విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సోమశేఖర్ పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్పీకి 3 ఫిర్యాదులు

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్వేతారెడ్డి సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి మూడు ఫిర్యాదులు వచ్చాయి. కామారెడ్డి పోలీసు స్టేషన్ పరిధి నుంచి 2, జుక్కల్ పోలీసు స్టేషన్ పరిధి నుంచి 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఆయా సంబంధిత పోలీసు స్టేషన్‌ల ఎస్సైలు సంబందిత ఫిర్యాదులపై విచారణ జరపాలన్నారు.

ధ్రువ పత్రాలు లేని ఆరు లారీల పట్టివేత



పోలీసులు పట్టుకున్న లారీలు

బాన్సువాడ : నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి బాన్సువాడ వైపు ధ్రువపత్రాలు లేకుండా సరుకులనుసరఫరా చేస్తున్న 6 లారీలను ఆదివారం రాత్రి ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి వాటిని పట్టుకున్నారు. లారీలో యురియా బస్తాలు, నూనె డబ్బాలతో పాటు ఇతర సామగ్రిని తరలిస్తున్నారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ సమయంలో ధ్రువపత్రాలు లేకుండా ఆరు లారీలను పట్టుకోవడం జరిగిందన్నారు. పూర్తి విచారణ చేపట్టిన అనంతరం లారీ యజమానులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

సుల్తాన్‌పేట్‌లో యువకుడి అదృశ్యం



సంజు (ఫైల్)

మద్నూర్ : మండలంలోని సుల్తాన్‌పేట్ గ్రామానికి చెందిన కుర్తివార్ సంజు(19) గత పది రోజుల నుంచి కన్పించడం లేదని ఆయన అన్నయ్య మద్నూర్ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాశీనాథ్ తెలిపారు. యువకుడు ఇంటి నుంచే 10 నాడు వెళ్లాడని జీన్‌ప్యాంటు, రెడ్ షర్ట్ వేసుకున్నాడని, తెలుగు, మరాఠి భాషలు మాట్లాడుతాడని ఎస్సై వివరించారు. యువకుడి ఆచూకి తెలిసినట్లయితే 9440795429, 08464225233, కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.

ప్రాజెక్టుల సమాచారం

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,063.20	90.31	17.601	1,16,765	500
నిజాంసాగర్	1,405.00	1,382.58	17.802	1.846	2029	0

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,900
వెండి	10 గ్రాములకు	రూ.	425

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

బెల్టుషాపుపై దాడి

- 32 లిక్కర్ బాటిళ్ల స్వాధీనం

మద్నూర్ : మండలకేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అడ్డాపై ఎస్సై కాశీనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. 32మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లయితే గ్రామస్థులు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై అన్నారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

కామారెడ్డి: జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా డీజేలను నడుపుతున్న ఎనిమిది మంది నిర్వాహకులను సోమవారం కామారెడ్డి తహసీల్దార్ రవీందర్ ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా డీజేలను పెట్టవద్దని వారికి సూచించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

AJ CLASSIFIEDS

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 7087000606 AJH-281

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
-:సంప్రదించవలసిన నెంబర్లు:-
కామారెడ్డి: 99854 11129, 99854 00084,
బాన్సువాడ :99084 63298

నేడు కామారెడ్డి, భిక్కనూరుకు మంత్రి పోచారం రాక

కామారెడ్డి: కామారెడ్డి, భిక్కనూరు మండలాలకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల గిరిజన వసతి గృహంలో, అనంతరం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యూట్రిషన్ గార్డెన్‌కు సంబందించి కూరగాయల విత్తనాలు, నారు చల్లే కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలిపారు.

నవరాత్రులకు ముస్తాబవుతున్న గణేష్ మండపాలు




గణేష్ ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు

కామారెడ్డిటౌన్: వినాయక చవితి ఒక్క రోజు మాత్రమే ఉండడంతో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు యువకులు పోటీ పడి గణేష్ మండపాలను తయారు చేస్తున్నారు. ఒకరికి మించి మరొకరు మండపాలను తీర్చి దిద్దుతున్నారు. గణేష్ విగ్రహాల సైజును బట్టి కొంత మంది గణేష్ మండపాలను తయారు చేస్తుండగా, మరికొంత మంది గణేష్ విగ్రహాలు చిన్నగా ఉన్నప్పటికీ మండపాలను పెద్దగా తయారు చేసి అలంకరణే బాగా చేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మూడు నాలుగు రోజుల నుంచి పట్టణంలో యువకులు మండపాల తయారీలో నిమగ్నమయ్యారు. వెదురు బొంగులు, సరుగు కట్టెలతో వివిధ డిజైన్లలో మండపాలను తీర్చిదిద్దుతున్నారు.గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత మిగతా అలంకరణ చేయడానికి యువత ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా నవరాత్రులు మండపాలను చూసేందుకు పెద్ద మొత్తంలో భక్తులు వస్తుండడంతో భక్తులను ఉత్సాహ పర్చేందుకే యువత మండపాల అలంకరణపై దృష్టి సారించారు. గణేష్ విగ్రహాల కొనుగోలుకు మండపాల నిర్వహకులు పోటీ పడుతున్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చాలి: జేసీ

కామారెడ్డి: అక్టోబర్ 2లోగా జిల్లాలో అన్ని గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చాలని మండల అధికారులను వీడియోకాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ సత్తయ్య అదేశించారు. సోమవారం కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం నుంచి తహసీల్దార్లు, మండలాభివృద్ధి అధికారులు, ఏపీఎంలు, ఏపీవోలతో వీడియోకాన్ఫరెన్సులో మాట్లాడారు. ఓడీఎఫ్ పనులు త్వరిగతిన పూర్తి చేయాలని అదేశించారు. జిల్లాలో మిగిలిన 211 గ్రామ పంచాయతీలను ఓడిఎఫ్ గ్రామ పంచాయతీలుగా మార్చి అక్టోబర్ 2నాడు మహాత్మగాంధీ జయంతి రోజున కామారెడ్డి జిల్లాను ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు.ఐహెచ్ఎల్‌లు 100 కంటే తక్కువగా గ్రామ పంచాయతీలు ఈ నెల 30 నాటికి 100 నుంచి 200లకు తక్కువ గ్రామ పంచాయతీలు, సెప్టెంబర్ 30 నాటికి 200 కంటే ఎక్కువ గల గ్రామ పంచాయతీలు అక్టోబర్ 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని అదేశించారు.దీనికి సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో అనుకున్న సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంకా మంజూరు చేయావాల్సి ఉంటే వెంటనే మంజూరు ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. ఆధార్ అంగీకర పత్రాలు, బ్యాంక్ ఖాతాలు సేకరించి త్వరగా ఎంట్రి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 6,491 మంది కూలీలకు రూ.1.16 కోట్లు సస్పెండ్‌లో ఉన్నాయని, ఈ కూలీల బ్యాంకు ఖాతాలు వెంటనే సీడింగ్ చేయాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న ప్రాంతాల్లో వెంటనే పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని,వర్షలు పడుతున్నందున కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో భక్తుల తాకిడి

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయం ఎడ్ల పొలాల అమావాస్య సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. మధ్యాహ్నం ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో..

మండలంలోని పలుగ్రామాల్లో ఎడ్లపొలాల అమావాస్య పర్వదినాన్ని సోమవారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.మండలకేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో ఎడ్లపోలెల అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మండలకేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎడ్లకు పూజలు నిర్వహించి, హారతులిచ్చి పోలెలు తినిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో..

సదాశివనగర్ రూరల్:మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి వీరభద్రస్వామి ఆలయంలో చివరి సోమవారం శ్రావణ మాస పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఆలయంలో అన్న పూజ, లక్షపత్రి పూజ, అభిషేకం, కోడేను కట్టి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. శివస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు నిజామాబాద్, మెదక్, సిరిసిల్లా, కామారెడ్డి పట్టణాలతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డి చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కిన మొక్కులు నేరవేరుతుండడంతో భక్తులు ఆలయానికి రోజు రోజుకు పెరుగుతున్నారు. భక్తులు కొబ్బరి కాయాలను కట్టి ముడుపులు కడుతున్నారు. మొక్కిన మొక్కులు నేరవేరడంతో వచ్చి కోడేను కట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు.సోమవారం 20 మందికి పైగా భక్తులు తమ కోరికలు నేరవేరడంతో కోడేలను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాత్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సిద్దిరాములు, విఠల్, వెంకట్‌రాములు, నడిపిలింగం, తిరుపతి రాజేశ్వర్, మోసర్ల రాములు, పయ్యావుల లింగం, శివదినం, గంగరాజయం, రాజు, రవి, లింగయ్య, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

'ఐకేపీ ఉద్యోగులకు భద్రత కల్పించాలి'

కామారెడ్డి రూరల్ : జిల్లాలో ఐకేపీలో విదులు నిర్వహిస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఐకేపీ ఉద్యోగులు సోమవారం పోస్టుకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు పోస్టు కార్డులపై ముఖ్యమంత్రికి తమ బాధలను వివరిస్తూ పోస్టు కార్డుల్లో విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఐకేపీలో గత 12 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నామని, తమకు చాలీ చాలని వేతనాలు ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. తమకు కనీస వేతనం నెలకు రూ.18500 చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో లత, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, సాయిలు, అనీల పాల్గొన్నారు.

'ఉత్సవాల్లో డీజేలు వాడకూడదు'

దోమకొండ: గణేష్ మండపాల వద్ద డీజేలు వాడకూడదని సీఐ కోటెశ్వర్ రావు అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టెషన్‌లో సీఐ కోటెశ్వర్ రావు ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించగా, అలాగే బీబీపేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో బాబా షరీఫోద్దిన్ ఆద్వర్యంలోమండలంలోని గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గణేష్ ఉత్సవాలు ప్రశాతంగా నిర్వహించాలన్నారు.

ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి

కామారెడ్డి: గణేష్ మండపాల నిర్వహకులు తమ పేర్లను స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో నమోదు చేసుకోవాలని కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి కోరారు. సోమవారం కామారెడ్డి వరలక్ష్మీ గార్డెన్‌లో పోలీసు సబ్ డివిజన్ ఆద్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని తెలిపారు. గణేష్ మండపాల వద్ద 24 గంటల పాటు ఒకరు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.వినాయక చవితితో పాటు బక్రిద్ పండగ వస్తున్నందున ప్రశాంత వాతావరణంలో పండుగను కులమాతాలకు అతీతంగా జరుపుకోవాలన్నారు. ప్రతీ వినాయక మండపం వద్ద రెండు బకిట్ల ఇసుకను, రెండు సమావేశంలో ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిప్పిరి సుష్మ, వైస్ చైర్మన్ సయ్యద్ మసూద్ అలీ, ఎక్సైజ్ సీఐ ఫణిందర్‌రెడ్డి, ఎస్సైలు శోభన్‌బాబు, సంతోష్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ అనిల్‌కుమార్ , మున్సిపల్ డీఈ భూమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైలాస్ శ్రీనివాస్‌రావు, మామిండ్ల అంజయ్య, కౌన్సిలర్లు కాళ్ల గణేష్, నర్సింలు, జమీల్, అంజాద్, ప్రసాద్, మోహన్ పాల్గొన్నారు.

గాంధారిలో..

గాంధారి: గణేష్ ఉత్సవాలను శాంతియూతంగా జరుపుకోవాలని బాన్సువాడ డీఎస్పీ నర్సింహరావు అన్నారు. సోమవారం తహసీల్దార్ లక్ష్మణ్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. గాంధారి మండల కేంద్రంలో గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. గణేష్ నిమజ్జనం అయ్యేంతవరకు గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియూతంగా పండుగను నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాలవద్ద ఆజాగ్రత్త వహించకూడదని గణేష్ మండపాల బాధ్యత ఆ మండపాల నిర్వాహకులపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ సుధాకర్, జడ్పీటీసీ తానాజిరావు, సర్పంచ్ సత్యం, మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకుంద్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలయ్య, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు రాజులు, బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు సాయిబాబా, ఉప సర్పంచ్ ఆకుల శ్రీధర్, శివాజిరావు, బేజ్‌గం సంతోష్, ట్రాన్స్‌కో ఏఈ రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాన్సువాడ డీఎస్పీ నరసింహరావు

పోచారం నీటిని విడుదల చేయాలని జేసీకి వినతి

నాగిరెడ్డిపేట: ప్రస్తుత ఖరీఫ్ సాగు కోసం పోచారం ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు భూములకు నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ సత్తయ్యకు మండల రైతు నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. ఇటీవలే కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి 15.5 ఫీట్ల నీరు వచ్చి చేరినందున ఆయకట్టు ఖరీఫ్ పంట సాగు కోసం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలని వారు జేసీని కోరారు. ఖరీప్ పంట కాలం పూర్తి కావస్తున్నందునా ఆలస్యంగా ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరినందున ఎలాంటి జాప్యం లేకుండా పంట సాగు కోసం నీటిని విడుదల చేయాలని వారు కోరారు. జేసీని కలిసిన వారిలో మండల రైతు సంఘం ఆధ్యక్షుడు బొల్లు నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, రైతు నాయకులు శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

బీసీ స్టడీ సర్కిల్‌కు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి: అటవీశాఖ రెంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు ఉద్యోగాలకు సంబందించి దరఖాస్తు చేసుకున్నా కామారెడ్డి జిల్లాకు సంబందించి బీసీ కులాలకు చెందిన వారికి నిజామాబాద్ జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా శిక్షణ కోరకు దరకాస్తులు ఆహ్వానీస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారి దేవీదాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలలోని బీసీ కులాల నిరుద్యోగులు ఈ నెల 22 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో టీఎస్‌బీసీస్టడీ సర్కిల్ సీజీజీ.గవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వివరాలకు స్టడీ సర్కిల్‌కు 08462241655ని సంప్రదించాలని కోరారు.

సోమార్‌పేట్‌లో ఉపాధ్యాయుల సామూహిక సెలవు

మాచారెడ్డి: మండలంలోని సోమార్‌పేట్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సెలవు పెడుతూ సామూహిక సెలవు పత్రాన్ని పాఠశాల ప్రధానోఫాధ్యాయుడు నారాయణకు అందజేశారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీపీఏ రాష్ట్ర సాహితి బాధ్యుడు తెరసం జిల్లా ఆధ్యక్షుడు నర్సింహరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తులో అందకారాన్ని నింపుతుందని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1 ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

సామూహిక సెలవుకు అనుమతినివ్వాలని ఎంపీడీవోకు వినతి

ఎల్లారెడ్డి టౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దుచెయాలని కోరుతూ సెప్టెంబర్ 1 సామూహిక సెలవుకు అనుమతిని మంజూరు చేయాలని ఎంపీడీవో కార్యాలయంలోని సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలంటూ సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దివాస్‌ను విజయవంతం చెయాలని కోరారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1 సామూహిక సెలవులలో ప్రతీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొని విజయవంతం చెయాలని వారు కోరారు.

కాడెడ్లు కరువు.. యంత్రాలు బరువు

● అద్దె అరకలు, యంత్రాలతో పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులు

అయ్యో..అన్నదాత



ధర్మారావుపేట్‌లో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న దృశ్యం



భూంపెల్లిలో అముదం పంటను వేస్తున్న అద్దె అరక

సదాశివనగర్ రూరల్: వ్యవసాయం అంటేనే కాడెడ్లతో చేసేది. మారుతున్న పరిస్థితులు వ్యవసాయంలో యాంత్రికరణలో భాగంగా రానురాను అవి కనుమరుగైపోతున్నాయి. దీనికి పశుగ్రాసం కొరత, కరువు పరిస్థితుల నెపథ్యంలో రైతులకు కాడెడ్లు భారంగా మారాయి. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేసుకోవడానికి రైతులు ట్రాక్టర్లపైన అధారపడుతున్నారు. ఒకప్పుడు ప్రతీ రైతు ఇంట ఉండే కాడెడ్లు పాడిపశువులు ఉండేవి. ప్రస్తుతం పశుగ్రాసం కొరతా కారణంగా కనబడకుండా పోయాయి.నేటి పరిస్థితుల్లో కాడెడ్లంటే ఎలా ఉంటాయో తెలుసుకునేపరిస్థితి తలెత్తింది. అధునీకరణ వ్యవసాయ పోకడలో చిన్నకారు రైతులకు కాడెడ్లు కరువై యంత్రాలతో వ్యవసాయం చేయాలంటే అధిక వ్యయం మూట కట్టుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. రైతులు కాడెడ్లను పోశించాలంటే నేడు రైతుకు పశుగ్రాసం, వసతి, వాటిని చూసుకోవడానికి ప్రత్యేకంగా ఒక వ్యక్తి ఉండాల్సి ఉంటుంది. రైతులు వ్యవసాయం పట్ల అధిక సమయం కేటాయించలేక, ఒక్కో సమయంలో పశుగ్రాసం దొరకక గతంలో అమ్ముకున్న సందర్భాల్లో ఇప్పుడు ఒక జత కాడెడ్లు కోనాలంటే తక్కువలో తక్కువ రూ.50 వేలు తప్పనిసరి అవుతుంది. అలాంటి సమయంలో రైతులు యంత్రాలపై, అద్దె అరకలపై అధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. పొలం దున్నడానికి కేజీవీల్ రోటివేటర్లు మొక్కజోన్నకు కల్టీవేటర్లు ఉపయోగిస్తున్నారు. పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నేందుకు ఎకరాకు రూ.2వేలు ఖర్చు చేస్తున్నారు. మొదటి దుక్కి నుంచి పంట వేసేవరకు రైతుకు యంత్రాల అద్దె అరకలతో వేలకు వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ప్రతీ రైతు గతంలో వ్యవసాయం చేసే విదంగా ఇంటికి ఒక అరక ఏర్పాటు చేసుకుంటే పశువుల పేడతో పండించే వ్యవసాయం, అరక స్వంతంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఎదురైనప్పటికి ఆర్థికగా రైతుకు ఇబ్బంది కలిగే అవకాశాలు చాలా తక్కువ. ఓ వైపు వ్యవసాయాధికారులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ వ్యవసాయం కొనసాగించాలని సూచిస్తుంటే రైతులు ఆ వైపు దృష్టి సారించకపోవడం సోచనీయం.ప్రతీ కుటుంబానికి రెండు కాడెడ్లు, రెండు పాడి పశువులు ఉంటే వ్యవసాయ భూమికి సంబందించిన పశువుల పేడ దొరికితే రసాయన ఎరువుల భారం తగ్గి పాడి సంపదదతో వ్యవసాయ ఖర్చులు తీరుతాయి.రైతులు పశుపోషణపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ఇంటర్వ్యూ

కేసీఆర్ కిట్‌ల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన ప్రసవాలు



డా.చంద్రశేఖర్, వైద్యాధికారి సదాశివనగర్

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రుల్లో ప్రసవాలు ఏవిధంగా జరుగుతున్నాయి?

వైద్యాధికారి: కేసీఆర్ కిట్‌లు అందజేయడం వల్ల గర్బవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకునేందుకు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ప్రతీ నెల అమ్మ ఒడి కార్యక్రమానికి ఎంత మంది హాజరవుతున్నారు?

వైద్యాధికారి:ప్రతీ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించే అమ్మ ఒడి కార్యక్రమంలో 35 మంది గర్భిణులు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎంఆర్ వ్యాక్సిన్ వేయడానికి మండలంలో ఎంత మంది చిన్నారులను గుర్తించారు, కార్యక్రమం ఎలా కొనసాగుతుంది?

వైద్యాధికారి: మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు 7800ల చిన్నారులను గుర్తించాం.ప్రతీ రోజు ఒక క్లస్టర్‌ను ఎన్నుకోని ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నాం. ఈ నెల 25వరకు అందరు విద్యార్థులకు టీకాలు వేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో మందుల కొరత ఏమైనా ఉందా?

వైద్యాధికారి: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఎలాంటి మందుల కొరత లేదు. కుక్కకాటుకు, పాము కాటులకు కూడా మందులు అందుబాటులోనే ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

వైద్యాధికారి: ఆసుపత్రిలో ఒక ఫార్మసిస్టు, హెడ్ అసిస్టెంట్, హెచ్‌ఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న సిబ్బందితో ఎలాంటి ఇబ్బందిలేకుండా వైద్యాన్ని అందించడంతో 120 ఓపీలు నమోదవుతున్నాయి.

- సదాశివనగర్ రూరల్

హలో..హలో..

సదాశివనగర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	-	9491036937
ఎంపీడీవో	-	9989050859
ఎస్సై	-	9440795425
ఏంఈవో	-	9490170531
ప్రిన్సిపల్	-	8374677940

డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి శివారులోని అడ్విలింగాల్ వద్ద అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చెయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో 2008లో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసిందని అన్నారు. అప్పటి నుంచి డిగ్రీ విద్యార్థులకు సొంత భవన నిర్మాణం కలగానే మిగిలిపోయిందని, విద్యార్థులు ప్రస్తుతం ఉన్న అరకొర బిల్డింగ్‌లో అవస్థలు పడుతున్నారని అన్నారు. కళాశాల సొంత భవన నిర్మాణపు పనులు ప్రారంభమై అగ్రిమెంట్ సమయం దాటిపోయిన సదరు కాంట్రాక్టర్ బిల్డింగ్‌ను ఇప్పటి వరకు పూర్తిచేయలేకపోవడం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. అధికారులు ఇప్పటికైనా తమ నిర్లక్ష్య దోరణిని వీడి విద్యార్థులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి తాగునీటి కష్టాలను తీర్చాలన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నేతలు శ్రీనివాస్‌రెడ్డి, పరంధాములు,జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్టోబర్ 2 లోపు వంద శాతం ఓడీఎఫ్ పూర్తి చేయాలి: ఆర్డీవో

ఎల్లారెడ్డి టౌన్ : మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను 100 శాతం పూర్తి చేసి, మండలాన్ని అక్టోబర్ 2లోపు 100 శాతం ఓడీఎఫ్ పూర్తయిన మండలంగా మార్చాలని ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ శాఖల సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చెయాలని ఆదేశించారు. అక్టోబర్ 2 లోపు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో 100 శాతం వ్యక్తిగత నిర్మాణాలను చేపట్టి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా మార్చేందుకు సిబ్బంది కృషి చెయాలని అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్యం పూర్తికాని గ్రామ పంచాయతీల పరిధిలో మిగిలిన మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం ప్రసన్నరాణి, ఈజీఎస్ ఏపీవో సాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోచారం ప్రాజెక్టులో 15.5 ఫీట్లకు చేరిన నీటి మట్టం

నాగిరెడ్డిపేట: పోచారం ప్రాజెక్టులో నీటి మట్టం సోమవారం సాయంత్రానికి 15.5 ఫీట్లకు చేరింది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టులో 13.5 ఫీట్ల నీటి మట్టం ఉండగా సోమవారం సాయంత్రానికి 15.5ఫీట్లకు చేరుకుంది. 24 గంటల వ్యవధిలో రెండు ఫీట్ల నీటి మట్టం పెరిగింది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు(1.82) టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1.01 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ కేశవరెడ్డి తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం అయిన లింగంపేట వాగు ద్వారా ప్రసుత్తం ప్రాజెక్టులోకి 250 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్సెస్సీ టాపర్‌ను సన్మానించిన ఎంపీపీ

లింగంపేట : లింగంపేట బాలికల పాఠశాలకు చెందిన సమ్మీర టెన్త్‌లో 10/10సాధించి మండల టాపర్‌గా నిలిచినందుకు ఆమెను సోమవారం ఎంపీపీ ఆసియామోహీద్ రూ.7500 నగదుతో పాటు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు మంచి మార్కులతో జిల్లాలోనే నెం1గా నిలవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోతీసింగ్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, సర్పంచ్ అఫ్రోజ్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

పోస్టుకార్డులతో ఐకేపీ ఉద్యోగుల నిరసన

తాడ్వాయి: ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు తమ ఉద్యోగాలను క్రమబద్ధికరణ చేయాలని కోరుతూ ఆరవ రోజు నిరసన తెలిపారు. సోమవారం పోస్టుకార్డులతో నిరసన నిర్వహించారు. పోస్టుకార్డుల్లో తమ డిమాండ్లను పేర్కొంటూ పోస్టు డబ్బలో కార్డులు వేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాల నుంచి చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిలు, కార్యదర్శి అనిల, నాయకులు రాధిక పాల్గొన్నారు.

'వినాయక ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలి'



మాట్లాడుతున్న ఎస్సై

లింగంపేట : హిందూ, ముస్లింలు వినాయక ఉత్సవాలను శాంతి యుత వాతవరణంలో జరిగేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎస్సై సంపత్‌కుమార్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక ఉత్సవాలతో పాటు బక్రీద్ పండుగ వస్తున్నందున ప్రతీ ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. అందరికి దేవుడు ఒక్కరే అని అన్నారు. ఉత్సవాలకు డీజే నిషేదించబడిందని, అదే మాదిరి కొన్ని పాటలను కూడ నిషేదించడం జరిగిందని అన్నారు.వినాయక మండళ్లకు కావాల్సిన కరెంట్ కోసం 1406 రూపాయలు చాలాన చెల్లించి కరెంట్ తీసుకోవాలని లేనట్లయితే చర్యలు ఉంటాయన్నారు. గణేష్ మండళ్ల వద్ద ఎవరైనా ఒకరు కేర్‌టేకర్‌గా 24 గంటలు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆసియామోహీద్, తహసీల్దార్ మోతీసింగ్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ వెకంటేశం, సర్పంచ్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో మెదక్ ఆర్డీవో పూజలు

భిక్కనూరు: మండలకేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో సోమవారం మెదక్ ఆర్డీవో నగేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవోను ఆలయ ఈవో శ్రీధర్, సిబ్బంది, అర్చకులు సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుం టుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకో కూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కెడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలప డానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్త కాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.


చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరద

● పోటెత్తిన గోదావరి, మంజీరా నదులు ● ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పెరిగింది. మహారాష్ట్రతో పాటు నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో కురిసిన వర్షాలకు గోదావరి, మంజీరా నదులు పోటెత్తాయి. ఎస్సారెస్పీలోకి ఒకేరోజు 11 టీఎంసీల నీళ్లు చేరాయి. ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతాలలో శని, ఆదివారాలు కురిసిన భారీ వర్షానికి ఈ వరద ఉధృతి పెరిగింది. మంగళవారం సాయంత్రం వరకు వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఎస్సారెస్పీకి జూన్ నుంచి ఆగస్టు 19 వరకు వరద నీరు రాలేదు. ఆగస్టు 20న ఉదయం నుంచే 5వేల క్యూసెక్కులతో మొదలైన వరద సోమవారం మధ్యాహ్నం లక్షా 90వేల క్యూసెక్కులకు చేరింది. సాయంత్రానికి లక్షా 16వేలకు చేరింది. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు. ప్రాజెక్టులో 90 టీఎంసీల సామర్థ్యం ఉంది. ఎస్సారెస్పీలో ఆదివారం మధ్యాహ్నం వరకు 1,055.50 అడుగుల నీటి మట్టం ఉంది. ప్రాజెక్టులలో 9.656 టీఎంసీల నీరు ఉంది. సోమవారం సాయంత్రానికి 1,065.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టులో నీటిసామర్థ్యం 18.601 టీఎంసీలకు చేరింది. ఒకేరోజులో భారీ వర్షాలకు 11 టీఎంసీల నీళ్లు వచ్చి చేరాయి. ప్రాజెక్టులోకి మంగళవారం ఉదయంకు 20 టీఎంసీల వరకు నీరు వచ్చి చేరే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మహారాష్ట్రలోని అందూరా, బాలేగాం ప్రాజెక్టుల నుంచి 50 వేల క్యూసెక్కులకు పైగా నీళ్లు విడుదల చేశారు. వీటితో పాటు నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ప్రాంతంలో పడిన వర్షాలకు మంజీరా, నల్లవాగు నుంచి భారీగా వరద రావడంతో ఎస్సారెస్పీలోకి వరదనీరు చేరింది. మహారాష్ట్రలోని విష్ణుపురితో పాటు జైక్వాడ్ ప్రాజెక్టులు నిండితే మరింత వరద ప్రవాహం పెరుగనుంది. ఆ ప్రాజెక్టులలో నీటిమట్టాలు పూర్తిస్థాయికి చేరుకోలేదు. రెండు రోజులు పడిన వర్షాలకు ఉభయ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండటంతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని ఖరీఫ్ పంటలు గట్టెక్కనున్నాయి. భూగర్భ జలాలూ పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వరివేసిన రైతులు కూడా ఊపిరిపీల్చుకున్నారు. ఈ వర్షాలు జిల్లాలోని రైతులను కాపాడిందని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి జేడీఏ వాజిద్ హుస్సేన్ తెలిపారు.

చిగురిస్తున్న ఆశలు..

ఎస్సారెస్పీలోకి వరద నీరు వస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఒక్క పంటైనా పండుతుందని రైతులు అంచనా వేస్తున్నారు. గత సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా ఆగస్టు చివరిలో, సెప్టెంబరులో పడే వర్షాల వల్లనే ప్రాజెక్టులోకి నీళ్లు వస్తాయని వారు భావిస్తున్నారు. వర్షకాలం మొదలైనప్పటి నుంచి ప్రాజెక్టుపైన రైతులు ఆశలు పెట్టుకున్నారు. వర్షాలు మొదలైనా ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు పడలేదు. దీంతో ఎస్సారెస్పీకి నీళ్లు రాలేదు. రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు ప్రస్తుతం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎస్సారెస్పీలోకి ఇప్పుడిప్పుడే వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్టులోకి 30 టీఎంసీల నీళ్లు వస్తే ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఎస్సారెస్పీ పరిధిలో నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో ప్రస్తుతం 9.2 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వీటితో పాటు ఎత్తిపోతల పథకాల కింద 2.2 లక్షల ఎకరాలు ఉంది. ప్రాజెక్టు నిండితే వీటన్నింటికి నీటిని విడుదల చేస్తారు. ప్రాజెక్టులోకి మహారాష్ట్రతో పాటు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో పడిన వర్షాలకే ఈ వరద వచ్చిందని ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రామారావులు తెలిపారు. మహారాష్ట్రలో మరిన్ని వర్షాలు పడితే గోదావరి వరద పెరుగుతుందని వారు తెలిపారు.



కొత్త నీటితో ఎస్సారెస్పీ

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 11 టీఎంసీల నీరు

ఆర్మూర్, మెండోర : అల్పపీడన ప్రభావం వల్ల శనివారం కురిసిన వర్షానికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 11 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఆదివారం అంతంత మాత్రంగానే ఇన్‌ఫ్లో వచ్చినప్పటికీ, సోమవారం భారీగా వరదనీరు వచ్చి ఆ తర్వాత సాయంత్రానికి తగ్గిపోయింది. ఆదివారం ప్రాజెక్టులో కేవలం 9.656 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా, సోమవారం సాయంత్రం ఐదు గంటలకు 18.019 టీఎంసీలకు పెరిగింది. నీటిమట్టం 1055.62 అడుగుల నుంచి 1065.50 అడుగులకు పెరిగింది. రాత్రి వరకు మరింత పెరిగే అవకాశముంది. మధ్యాహ్నం వచ్చిన ఇన్‌ఫ్లో కొనసాగి ఉంటే ఆయకట్టుదారులకు ఊరట కలిగేది. లక్షా 90 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొద్దిసేపు మాత్రమే కొనసాగింది.

ఆదివారం ఉదయం ఐదువేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, రాత్రి 8 గంటల వరకు 10250 క్యూసెక్కులకు పెరిగింది. మరుసటి ఉదయానికి మూడు టీఎంసీల నీరు చేరింది. 39,445 ఇన్‌ఫ్లో వచ్చింది. ఆ తర్వాత గంట గంటకు ఇన్‌ఫ్లో పెరిగింది. సోమవారం ఉదయం 9 గంటలకు 69,100 క్యూసెక్కుల, 11 గంటలకు 1,18,387 క్యూసెక్కులు 12 గంటలకు లక్షా 80 వేలు, రెండు గంటలకు 1,90,963 క్యూసెక్కులకు పెరిగింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టింది. నాలుగు గంటలకు లక్షా 16 వేలకు పడిపోయింది. గోదావరి కంటే మంజీర నుంచే ఎక్కువగా ఇన్‌ఫ్లో వచ్చింది.

మహారాష్ట్రలో నిండిన ప్రాజెక్టులు

గోదావరి ఎగువన మహారాష్ట్రలో ఉన్న ప్రాజెక్టులు దాదాపుగా నిండిపోయాయి. 100 టీఎంసీల సామర్థ్యం కలిగిన గైక్వాడ్, విష్ణుపురి తదితర ప్రాజెక్టులు నిండాయి. ఈ ప్రాజెక్టుల నుంచి ఇంతవరకు ఇన్‌ఫ్లో రాలేదు. ఇకనుంచి కురిసే వర్షాల వల్ల ఈ ప్రాజెక్టుల నుంచి ఇన్‌ఫ్లో వచ్చే అవకాశముంది.

ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

❖ టీడీపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి

సుభాష్‌నగర్: టీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనలో నిజామాబాద్ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేసిందని ఇంతవరకు నిజామాబాద్ ప్రాజెక్టుల గురించి సమీక్ష నిర్వహించలేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి విమర్శించారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద ఉన్న నిజామాబాద్‌కు చెందిన ప్యాకేజీలను పూర్తిచేస్తే ఒకేసంవత్సరంలో సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇందుకు కేవలం రూ. 200 కోట్లే అవసరమని అన్నారు. 20, 21, 22వ ప్యాకేజీలు కాళేశ్వరంతో సంబంధం లేదని వీటిని పూర్తిచేస్తే నిజామాబాద్ జిల్లా సశ్యశామలం అవుతుందని అన్నారు. కానీ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మంచిప్ప, కడెం ప్రాజెక్టుల కోసం ప్రజాభిప్రాయం అనేది కేవలం కాలయాపన చేయడానికేనన్నారు. ఈ ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. పర్యావరణ క్లియరెన్స్ కేంద్ర ప్రభుత్వ చేతిల్లో ఉందని పర్యావరణానికి సంబంధించిన క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుందని దీనికి ప్రజల అభిప్రాయ సేకరణ ఎందుకన్నారు. సింగూరు ప్రాజెక్టులో 14టీఎంసీల నీరు ఉందని హైదరాబాద్ తప్పించి మిగతా నీటిని నిజామాబాద్, మెదక్‌కు జిల్లాలకు ఇవ్వాలని నిబంధనలు ఉన్నా ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాకు నీటిని ఎందుకు విడుదల చేయలేదని అన్నారు. సింగూరు జలాలు నిజామాబాద్ హక్కు అని గతంలో కేసీఆర్ సింగూరు జలాలను నిజామాబాద్ జిల్లాకు విడుదల చేస్తామని పలుమార్లు చెప్పినా.. సింగూరు నుంచి నిజామాబాద్ వరకు నీటిని విడుదల చేయడం లేదని అన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంతో నిజామాబాద్ జిల్లాకు ఒరిగేది ఏమీ లేదని నిజామాబాద్ జిల్లాలో మెండోరా, బాల్కొండ, మిగతాకొన్ని ప్రాంతాలు తప్ప కరీంనగర్, వరంగల్ జిల్లాలోనే సస్యశ్యామలం అవుతాయన్నారు. రూ. 2లక్షల కోట్లలో నిజామాబాద్ జిల్లాకు ఎన్ని కోట్ల రుపాయాలు ఖర్చు పెడతారని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా ప్రాజెక్టులపై కాలయాపన చేయకుండా ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి సిర్పకిరణ్, వినోద్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి

పండుగలకు భారీ బందోబస్తు

● నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

వరుసగా పండుగలు వస్తుండటంతో నిజామాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. వినాయక చవితి నుంచి దీపావళి పండుగ వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసింది. సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు అనుమతులు తప్పనిసరి అని సీపీ ఆదేశాలు జారీ చేశారు. రాజకీయ పార్టీల నుంచి విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు తప్పనిసరిగా ఏసీపీ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలని ప్రకటన చేశారు. అనుమతులు తీసుకోనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగల వాతావరణం కనిపిస్తోంది. వినాయక చవితి నుంచి దీపావళి వరకు సుమారు రెండు నెలల పాటు పండుగ వాతావరణం కొనసాగనుంది. వినాయక చవితితో పాటు బక్రీద్, దేవీమాత ఉత్సవాలు, బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలను జిల్లాలో జరుపుకుంటారు. ఈ పండుగల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే ఆయా మండలాలు, డివిజన్, జిల్లా స్థాయిలో శాంతి కమిటీలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా సమావేశాలను నిర్వహించారు. మతసామరస్యం దెబ్బతినకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టనున్నారు. జిల్లాలోని పోచంపాడ్, కమ్మర్‌పల్లి, ఇందల్వాయి, కందకుర్తి, సాలూరా, వర్ని వద్ద పోలీస్ నిఘాను పెంచారు. వచ్చే వాహనాలను తనిఖీ చేసి పంపిస్తున్నారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టారు. వినాయక చవితి సందర్భంగా వాడవాడలా భారీగా వినాయక మండళ్లను ఏర్పాటు చేస్తుండటంతో ముందస్తు భద్రతలో భాగంగా నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా వినాయకులను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీపీ కార్తికేయ ఆదేశాలు జారీ చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి గొడవలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. 24 గంటలు వినాయక మండళ్ల చుట్టూ భద్రత ఏర్పాట్లతో పాటు డ్యూటీలో ఉండే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ పండుగల సమయాల్లో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాలు, పికెటింగ్‌లు ఇతర ర్యాలీలకు తప్పనిసరిగా ఏసీపీ కార్యాలయాల్లో అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఆదేశాలు పాటించకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కోరారు. సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలలో జరిగిన గత సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. వినాయక మండళ్ల వద్ద డీజేలు వాడవద్దని కోరారు. మైక్ కోసం ఏఎస్పీ వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. లౌడ్‌స్పీకర్లు 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని కోరారు. పండుగల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు. గొడవలు చేసే వారిని ముందస్తుగా గుర్తించి వారికి కౌన్సిలింగ్‌ను మొదలుపెట్టారు. జిల్లాలో అన్ని మండలాలు, గ్రామాల్లో కూడా ఈ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ కార్తికేయ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సీపీ కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇదిగో.. అదిగో!

❖ డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం ❖ కామారెడ్డి జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీ ❖ నిరాశలో అభ్యర్థులు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: అదిగో డీఎస్సీ.. ఇదిగో డీఎస్సీ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలపై నిరుద్యోగ యువతను ఊరిస్తుందే తప్ప డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టమైన ప్రకటన చేయలేకపోతుంది. మూడు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం నాస్తూంది. తాజాగా ఈ నెల 17వ తేదీలోగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటన చేసి 10 రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే డీఎస్సీ కోసం ప్రభుత్వం రెండు పర్యాయాలుగా టెట్ నిర్వహించినప్పటికీ డీఎస్సీ ప్రకటన చేయక పోవడంతో టెట్ పరీక్ష రాసిన అభ్యర్థులకు నిరీక్షణ మాత్రం తప్పడం లేదు.

ప్రకటనలకే పరిమితమవుతున్న ప్రభుత్వం


రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం కేవలం ప్రకటనకే పరిమితమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు డీప్యూటీ సీఎం కడియం శ్రీహరి, పలువురు మంత్రులు పలు పర్యాయాలుగా ప్రకటనలే చేస్తూన్నారే తప్ప ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ వెలువడడం లేదు. గత ఏడాది మే నెలలో టెట్ నిర్వహించడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. సంవత్సరం గడిచినా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం వేయలేకపోయింది. ఈ సంవత్సరంలోనూ మే నెలలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి డీఎస్సీపై ప్రకటన చేశారు. నెలలు గడిచిన నోటిఫికేషన్ విడుదల కాలేదు. తాజాగా ఈ నెల 10వ తేదీన ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ అమలులోకి వస్తున్న నేపథ్యంలో టీచర్ పోస్టుల భర్తీలో నూతన మార్గదర్శకాలు అమలు చేసే అంశంపై ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, విద్యాశాఖ, టీపీఎస్సీ అధికారులతో సమావేశమై 10 రోజుల్లోగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించారు. తాజాగా మంత్రి ప్రకటనతో నిరుద్యోగుల్లో మళ్లీ ఆశలు రెకెత్తాయి. మంత్రి ప్రకటించి పక్షం రోజులు అవుతున్నా డీఎస్సీపై టీపీఎస్సీ, విద్యాశాఖ సమావేశం కాకపోవడం ప్రకటన వెలువడకపోవడంతో అభ్యర్థుల్లో మళ్లీ నిరాశే మొదలవుతోంది.

'టెట్'కే పరిమితం

ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకై డీఎస్సీ కన్నా ముందే టీచర్ ఎల్జీబూలిటి టెస్ట్ (టెట్)ను ప్రభుత్వం నిర్వహిస్తువస్తోంది. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం టెట్ నిర్వాహణకు పరిమితమైందే తప్ప డీఎస్సీ ప్రకటనపై మూడు సంవత్సరాలుగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం రెండు సార్లు టెట్ నిర్వహించినప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్ మాత్రం వేయలేకపోయింది. గత సంవత్సరం మే నెలలో ప్రభుత్వం టెట్ నిర్వహించగా కామారెడ్డి జిల్లాలో సుమారు 30వేల మంది ఆభ్యర్థులు పరీక్ష రాశారు. ఫలితాలు వచ్చి సంవత్సరం గడిచినా డీఎస్సీ ప్రకటన రాకపోవడంతో అభ్యర్థులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జూలై 20వ తేదీన ప్రభుత్వం మళ్లీ టెట్‌ను నిర్వహించగా జిల్లాలో సుమారు 25వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఇటీవల ఆ టెట్ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. తాజాగా మంత్రి కడియం శ్రీహరి చేసిన డీఎస్సీ ప్రకటనపై ఆభ్యర్థుల్లో మళ్లీ ఆశలు రేకెత్తాయి. ఈ నెల 17వ తేదీన సమావేశమై డీఎస్సీపై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇప్పటికీ సమావేశం కాకపోవడంపై అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఇలా ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణపై టెట్ పరీక్షకే పరిమితమవుతుందే తప్ప నోటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వడం లేదని అభ్యర్థులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీ

కామారెడ్డి జిల్లాలో మొత్తం 1,267 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 739, ప్రాథమికోన్నత పాఠశాలలు 219, ఉన్నత పాఠశాలలు 309 ఉన్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో 67,250 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతీ 35 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరు. జిల్లాకు మంజురైన ప్రభుత్వ ఉపధ్యాయుల సంఖ్య 4,916 ఉండగా ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 4,108ల మంది పనిచేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్‌జీటీలు, పీఈటీలు తదితర పోస్టులు కలిపి 475 వరకు ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు జిల్లావిద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయులు లేని ప్రభుత్వ పాఠశాలలో 435 మంది విద్యా వలంటీర్లతో నెట్టుకొస్తు న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు.



ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం

- మధన్‌మోహన్, డీఈవో, కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వానికి ఇచ్చిన జాబితా ప్రకారం జిల్లాలో 475 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డీఎస్సీ నిర్వహణ ప్రభుత్వం చేతిలో ఉంది. డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ పోస్టులు భర్తీ అవుతాయి.



డీఎస్సీ వేయకపోవడం బాధాకరం

- బక్క గణేష్, నందివాడ,

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకం చేపట్టకపోవడం బాధాకరంగా ఉంది. ప్రభుత్వమే డీఎస్సీ నియామకాలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తామని ప్రకటనలు చేస్తుందే తప్ప ఆచరణలో పెట్టడం లేదు. ప్రభుత్వం గతంలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టిన విధంగానే ఉపాధ్యాయుల నియామకాలు నిర్వహించాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అనుకున్నాం. ప్రభుత్వం స్పందించి వెంటనే డీఎస్సీ నిర్వహించాలి.

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 2,389 క్యూసెక్కుల వరద నీరు

- సింగీతం రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత
- ప్రధాన కాలువలోకి 663 క్యూసెక్కుల వరద నీరు

నిజాంసాగర్: ఉభయ జిల్లాల వర ప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల నుంచి 2,389క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. సోమవారం నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టులో 1,405 అడుగులకు గాను 1383.50అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుంది. ప్రాజెక్టులో 1.941టీఎంసీల నీరు నిల్వ ఉంది. సింగీతం రిజర్వాయర్‌లోనికి 663క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో 3 వరద గేట్ల ద్వారా 663 క్యూసెక్కుల వరద నీటిని నిజాంసాగర్‌ప్రధాన కాలువలోకి వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వరద నీరు వస్తుండడంతో నీటి నిల్వలు పెరుగుతున్నాయని ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ దత్తాత్రేయ తెలిపారు.



నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం ఇలా..

ఆడుకుంటూ వెళ్లి.. అనంత లోకాలకు..

● కవలలను బలిగొన్న రైలు ● చెల్లాచెదురుగా శరీరభాగాలు

● కంటతడి పెట్టిన నర్సన్నపల్లి



ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

కామారెడ్డి రూరల్: అభం శుభం తెలియని కవలపిల్లలు ఆడుకుంటూ వెళ్లి రైలు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్లిపోయారు. దీంతో కవలల తల్లి దండ్రులు, నర్సన్నపల్లి గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామానికి చెందిన చందని చంద్రం-భానుశ్రీ అలియాస్ ముక్తాబాయిల కుమారులైన విఘ్నేష్-విద్వేష్(3) అనే ఇద్దరు కవలపిల్లలు సోమవారం మధ్యాహ్నం రోజూ మాదిరిగానే ఆడుకుంటామని ఇంట్లో ఉన్న నానమ్మ-తాతయ్యలు మణెవ్వ-బాల్‌రాజుకు చెప్పి వెళ్లారు. రోజూ ఆడుకుని ఇంటికి వస్తారు కదా అని వారు నమ్మారు. అయితే పిల్లలు ఇద్దరు రైల్వే ట్రాక్‌పైకి వెళ్లి ఆడుకుంటున్నారు. అప్పుడే సికింద్రాబాద్ నుంచి ముంబాయి వెళ్తున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ మృత్యువు రూపంలో వచ్చి ఢీకొంది. దీంతో చిన్నారులిద్దరూ చెల్లా చెదురుగా పడిపోయి తునాతునకలయ్యారు. కూలీనాలి చేసుకుని జీవించే తల్లిదండ్రులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కవల పిల్లలిద్దరిని రైలు రూపంలో మృత్యువు కబలించడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని తల్లిదండ్రుల కన్నీటి రోదనలు చూసి చలించిపోయారు. అయ్యో రైలు ఒక్కరినైనా మిగిల్చకపాయే.. ఇద్దరినీ బలిగొన్నదే అంటూ రోదించారు. నిన్నామొన్న తోటి పిల్లలతో ఆడుకున్న చిన్నారులిద్దరూ ఒకేసారి మరణించడాన్ని గ్రామస్థులతో పాటు తోటి చిన్నారులు సైతం కంటతడి పెట్టారు. ప్రమాద విషయాన్ని తెలుసుకుని రైల్వే పోలీసులు, కామారెడ్డి రూరల్ సీఐ కోటేశ్వర్‌రావు, దేవునిపల్లి ఎస్సై సంతోష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి ధర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.

SUCCESSFULL YOUTHFUL HIT...




అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మర్రిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemas అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemas శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహాన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

ప్రతిమ - కరీంనగర్ | దేవి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

అమ్మఒడితో.. ఆదరణ

'ఆంధ్రజ్యోతి' విజిట్



● ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరుగుతున్న ప్రసవాలు ● ఉత్సాహంగా ఆసుపత్రులకు వస్తున్న గర్భిణులు ● 'మార్పు'తో మారిన ఫలితాలు

తాడ్వాయి: గ్రామాల్లో, పట్టణాల్లో నిరుపేద గర్భిణులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. అమ్మఒడి కార్యక్రమంతో ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదరణ పెరుగుతోంది. గ్రామాల్లోని నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెరుగుతోంది. జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతీ మంగళవారం గర్భిణులకు అమ్మఒడి కార్యక్రమంలో ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా గర్భిణుల కోసం కేసీఆర్ కిట్‌ను ప్రారంభించారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులకు మరింత ఆదరణ పెరిగింది. జిల్లాలో గతంలో నెలకు 600ల నుంచి 650 డెలివరీలు అయ్యేవి. ప్రస్తుతం 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతీ బాలింతకు ఉచితంగా కేసీఆర్ కిట్ అందించడంతో ప్రభుత్వ ఆసుపత్రుల వైపూ గర్భిణులు మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకున్న మహిళలు ఎంతో మంది ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కో డెలివరీకి ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.30 నుంచి రూ.40వేలు వసూలు చేస్తుండడంతో గ్రామాల్లోని నిరుపేదలు అప్పులు చేయక తప్పని పరిస్థితి. ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్ యోగితారాణా అమ్మఒడి కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్సలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేయించుకోవాలని పదే, పదే చెప్పడంతో చాలా మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించి చికిత్సలు నిర్వహించుకున్నారు. ఇందు కోసం ప్రతీ మంగళవారం గర్భిణులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం 50 నుంచి 60 మంది గర్భిణులు చికిత్సల కోసం వస్తున్నారు. చికిత్స కోసం వచ్చిన గర్భిణులకు ప్రత్యేక మందులు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఏరియా ఆసుపత్రుల్లో 150 నుంచి 200ల మంది గర్భిణులు చికిత్సలు పొందుతున్నారు. ప్రతీ నెల చికిత్సలు పొందిన గర్భిణులకు ఉచితంగా మందులు అందించడంతో పాటు డెలివరీ సైతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కేసీఆర్ కిట్‌ను అందించడంతో చాలా మంది ప్రభుత్వ ఆసుపత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో ఒకే ఒక్క గైనకాలజిస్ట్ ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అందరికి చికిత్సలు నిర్వహించాలన్నా వారికి డెలివరీలు నిర్వహించాలన్నా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను ప్రారంభించడం ఎంతో బాగుందని వారు పేర్కొంటున్నారు. జిల్లాలో గైనకాలజిస్టుల సంఖ్యను పెంచాలని వైద్యులు కోరుతున్నారు.

● ఇప్పటి వరకు జిల్లాలో 1450 కేసీఆర్ కిట్‌ల పంపిణీ..

కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1450 కేసీఆర్ కిట్‌లను అధికారులు పంపిణీ చేశారు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో 760, బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో 330, జుక్కల్‌లో 80, పిట్లంలో 70, మద్నూర్‌లో 41, ఎల్లారెడ్డిలో 21, బిచ్కుందలో 50, మిగతా ఆసుపత్రుల్లో 98 కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.

కిట్లపంపిణీతో నిరుపేదలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కేసీఆర్ కిట్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని నిరుపేద గర్భిణులు చెబుతున్నారు. ఈ కిట్‌లో చిన్నపిల్లకు సబ్బు, నూనే, దోమతేర లాంటి అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉండడంతో చాలా ఉపయోగపడుతున్నాయని గ్రామీణ మహిళలు పేర్కొంటున్నారు. కేసీఆర్ కిట్ పంపిణీ ప్రారంభం నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలవరీ సంఖ్య మరింత పెరిగింది. గతంలో అధికారులు, వైద్యసిబ్బంది ఎంత చెప్పినా.. పట్టించుకోని ప్రజలు కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వ ఆసుపత్రివైపు మొగ్గు చూపుతున్నారు.

జిల్లాలో వైద్యుల సంఖ్యను పెంచాలి..



జిల్లాలో వైద్యుల సదు తక్కువగా ఉంది. ప్రభుత్వం వెంటనే సంఖ్యను పెంచాలి. కామారెడ్డి పెద్ద ఏరియా ఆసుపత్రిలో ఒకే ఒక్క గైనకాలజిస్ట్ ఉంది. దీంతో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రతి ఆరోగ్య కేంద్రానికి గైనకాలజిస్ట్‌ను ఏర్పాటు చేసినట్లయితే డెలివరీలు మరింత పెరుగుతాయి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణులు చాలా తక్కువ మంది వచ్చేవారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆసుపత్రికి గర్బిణీలు ఎక్కువగానే వస్తున్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో 4 నుంచి 6 డెలివరీలు అవుతున్నాయి.

- రవీందర్‌రెడ్డి, వైద్యాధికారి ఎర్రాపహాడ్

ప్రతీ నెల 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి..



ప్రతీ నెల ప్రభుత్వ ఆసుపత్రుల్లో జిల్లాలో 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి. కేసీఆర్ కిట్‌ను ప్రారంభించడంతో గ్రామాల్లోని పేద ప్రజల నుంచి ఆదరణ పెరిగింది. అమ్మఒడి కార్యక్రమం లేకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతీ నెల 600ల నుంచి 650 డెలివరీలు అయ్యేవి. ప్రస్తుతం డెలివరీల సంఖ్య పెరిగింది. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేసీఆర్ కిటను ప్రారంభించి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1450 కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. వైద్యుల కొరత కొంత ఇబ్బందిగా ఉంది. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- మధుశ్రీ, డీఎంహెచ్‌వో, కామారెడ్డి జిల్లా

ఎకో ఏకదంత !



ఏకదంతుడి భక్తులు ఎకోఫ్రెండ్లీగా మారుతున్నారు. పర్యావరణ పరిరక్షణ వైపు శ్రద్ధ చూపుతూ మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను ప్రతిష్ఠిచేందుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో యేటా మట్టితో తయారు చేసిన గణపతులకు డిమాండ్ పెరుగుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమాజానికి సందేశం ఇద్దామనే సదుద్దేశంతో వివిధ గణేష్ మండపాల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించడానికి భక్తులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్(పీఓపీ)తో తయారు చేసిన ప్రతిమలతో వాతావరణానికి తీరని నష్టం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించి.. మట్టి గణపతులను కొలువుదీర్చేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు.

● పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల వైపు మొగ్గుచూపుతున్న భక్తులు
● నిజామాబాద్ జిల్లాలో పెరిగిన డిమాండ్
● డిమాండ్‌కు సరిపడా మట్టి గణపతులు కరువు
● చుక్కలు చూపిస్తున్న ధరలు

సుభాష్‌నగర్: ఈ యేడాది వినాయక చవితి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మట్టి గణపతుల వినియోగానికి మొగ్గుచూపతున్నారు. నిజామాబాద్ జిల్లాలో మట్టి గణపతుల తయారీ బాగా పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వివిధ రూపాల్లో మట్టి గణపతులను తయారు చేసి అమ్మకానికి సిద్ధం చేశారు. సాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాధులు అచ్చుతో తేలికగా తయారు చేస్తారు. కానీ మట్టి గణపతులు మొత్తంగా కళాకారుల నైపుణ్యంపైనే ఆధారపడి ఉంటుంది.

● తయారీ విధానం ఇలా..

కలకత్తా నుంచి తెచ్చిన ప్రత్యేకమైన మట్టితో ఈ గణపతులను తయారు చేస్తారు. స్థానికంగా లభించే గడ్డి, సుతిలి, వెదురు బొంగులతో కళాకారులు అందమైన రూపాన్ని ఇస్తారు. ఒక్కో గణపతిని తయారు చేయడానికి వారం రోజుల పాటు శ్రమిస్తారు. ఎలాంటి హానికరమైన రంగులు లేకుండా సహజమైన రంగులు విగ్రహాలకు అద్దుతారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల లాగా కాకుండా మొత్తంగా కళాకారుల చేతులమీదగానే ఈ మట్టి విగ్రహం రూపుదిద్దుకుంటుంది. కిరిటాలు, పంచెలు సహజసిద్ధంగా బట్టలతో తయారు చేస్తారు. ఒక్కో మట్టి గణపతి రూ.5వేల నుంచి అత్యధికంగా 40వేల వరకు నిజామాబాద్ ప్రధాన కూడలల్లో లభిస్తున్నాయి. మట్టి గణపతికి డిమాండ్ ఉన్నా తయారీ దారులు ఎక్కువగా లేకపోవడంతో కొరత ఏర్పడింది. దీంతో ధరలు కాస్త ఎక్కువగా ఉన్నాయి. పక్క జిల్లాల నుంచి మట్టి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భక్తులు జిల్లాకు వస్తున్నారు.

మట్టి గణపతులకు ఆదరణ బాగుంది..



నిజామాబాద్ జిల్లాలో మట్టి గణపతులకు ఆధరణ బాగుంది. కలకత్తా నుంచి మట్టిని తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో మట్టి గణపతుల ధరలు అధికమవుతున్నాయి. మట్టి గణపతి తయారీ ఎంతో శ్రమ, ఓపికతో కూడుకున్నది. వీటిలో పర్యావరణానికి ఎలాంటి హానికలుగకుండా సహజసిద్ధమైన వాటితోనే విగ్రహాలను తయారు చేస్తున్నాం. వినాయకులు అయిపోగానే దుర్గామాత విగ్రహాలను ఆర్డర్‌పై తయారు చేస్తున్నాం.

- సమీర్, గణపతుల తయారీదారుడు











నగరంలో రూపుదిద్దుకుంటున్న మట్టి గణనాథుల ప్రతిమలు









పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతులు ఎంతో మేలు..



పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాన్ని కొనుగోలు చేశాం. భైంసాలో మట్టి విగ్రహాల తయారీ లేకపోవడంతో నిజామాబాద్ నుండి తీసుకెళ్తున్నాం. సహజసిద్ధంగా ఉండేందుకు మేము తీసుకున్న మట్టి విగ్రహంలో రంగులు కూడా లేకుండా విగ్రహాన్ని తయారు చేయించుకున్నాం. ధరలు ఎక్కువగానే ఉన్నాయి. కానీ మట్టి గణపతి ప్రతిష్టించాలనే ఉద్దేశంతో ధర ఎక్కువైనా మట్టి గణపతినే కొనుగోలు చేశాం. దీంతో పర్యావరణానికి ఎలాంటి హానీ జరగదు.

- సుభాష్, వినియోగదారుడు, భైంసా

గోదావరి.. గలగల పారె !



కందకుర్తి వద్ద సోమవారం తగ్గుముఖం పట్టిన గోదావరి నీటిమట్టం



పోతంగల్ వద్ద మంజీరనదిలో జలకళ



సాలూర వద్ద మంజీర నది ఇలా..



రుద్రూరులో చేపల వేటలో సందడి



కందకుర్తి వద్ద గోదావరి ఉరకలు



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు



యంచ వద్ద గోదావరిలో నీటి ప్రవాహం

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC Cinemas ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SP Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

రాఘవేంద్ర 35 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి
కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా
SSV సినీపార్క్ 70 ఎంఎం /సి - పటాన్‌చెరు

లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
Swapna కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్

ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్
సూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్

BRహైటెక్ ఎ/సి - మాదాపూర్
విమల్ 70 ఎ/సి - బాలానగర్
సాయిరంగ - మియాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
SVC ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్

INDIRA CINEMAS రామకృష్ణ 70 - అబిడ్స్
శ్రీసాయిపూజ - సూరారం
MUKTA A2 రామకృష్ణ 35 - అబిడ్స్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
శివరంజని - ఇస్నాపూర్
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం

మరియు మీ అభిమాన థియేటర్లలో
KFC ENTERTAINMENT

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ - కాచిగూడ
- BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

- ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.00,2.30,5.00,10.45
- పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
- పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
- పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
- పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
- ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
- ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
- సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
- సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
- సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
- బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
- మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
- సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
- సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
- టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
- ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
- ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
- ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
- ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
- ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర** 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరజ్ సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

SUPER HIT... నేడే చూడండి



దేవి
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC CINEMAS మహాలక్ష్మి - కొత్తపేట 11.00,2.00,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

- PRASADS 1.00,3.30,8.15,10.45
- PVR INORBIT MALL 11.35,2.20,7.35,10.20
- PVR RK COMPLEX బంజారాహిల్స్ 1.50,7.45,11.00
- PVR CENTRAL MALL - పంజాగుట్ట 4.55,7.40,10.20
- PVR FROUM MALL 11.10,1.50,5.00,7.35,10.50
- INOX GVK 11.00,4.40,7.20,10.00
- INOX - కాచిగూడ 10.20,5.25,9.50
- BIG Cinemas AMEERPET ఎ/సి - 11.00,1.50,7.40
- BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 1.50,7.40
- Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
- Cinépolis CCPL MALKAJGIRI - 11.00,2.20,7.55,10.45
- Cinépolis ATTAPUR ఎ/సి - 11.10,2.00,7.35
- Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
- MIRAJ ఎ/సి - 11.40,2.20,7.40
- ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
- ASIAN CINE SQUARE ఉప్పల్ 11.00,4.50,7.50
- ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.50,4.50
- ASIAN - అత్తాపూర్ 4.40,10.40
- ASIAN RADHIKA రాధిక - కాప్రా 1.50,7.40
- BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 11.15,4.45,10.15
- ASIAN శ్రీదేవి - హన్మకొండ
- GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

- లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
- టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
- సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
- గంగ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
- షెహాన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 11.30AM
- స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
- గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
- అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | సాయికృష్ణ - కరీంగనగర్ | శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం

సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్, డ్రిప్‌లు: మద్నూర్ ఏవో

మద్నూర్: మండలంలోని రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై స్ప్రింక్లర్ మరియు డ్రిప్ అందజేస్తున్నట్లు విస్తీర్ణ అధికారి గంగాధర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం మిగతా వారికి 75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లను, అదేవిధంగా డ్రిప్‌లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిని ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీలకు 80శాతం , చిన్నసన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీపై అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు తమ భూముల్లో స్ప్రింక్లర్, డ్రిప్ వాడుకుని అదే దిగుబడి సాధించేవిధంగా ఈ సబ్సిడీపై అందజేస్తున్నట్లు ఉద్యానవన విస్తీర్ణ అధికారి గంగాధర్ సూచించారు.

కల్కిచెరువు రహదారి నిర్మాణం పూర్తయ్యేనా?

● బురదమయంగా దారి ● వినాయక నిమజ్జనానికి తప్పని ఇబ్బందులు ● పనులు పూర్తి చేయాలని ప్రజల మొర

జర దేఖో!!



బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన రహదారి లేని దృశ్యం.. కల్కి చెరువు కట్టపైకి వెళ్లేందుకు ఉన్న చిన్నపాటి రోడ్డు ఇలా..

బాన్సువాడ: పట్టణంలోని కల్కి చెరువుకు వెళ్లే రహదారి పూర్తిగా బురదమయంగా మారడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో వినాయక చవితి సంబరాలు మరో రెండురోజుల్లో ప్రారంభంకానున్నాయి. వినాయక నిమజ్జనం రోజు కల్కిచెరువుకట్టపై గణపతులను తీసుకవస్తుంటారు. నిమజ్జనానికి తీసుకవెళ్లే దారిమధ్యలో బ్రిడ్జినిర్మాణం చేపట్టడం జరిగింది. కానీ ఇరు పక్కల రోడ్డు వేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదు. రహదారి ఏర్పాటు చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడు. కల్కి చెరువు కట్టకు వెళ్లాలంటే చిన్నపాటి రోడ్డు పూర్తిగా బురదగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తియిన ఇరుప్రక్కల రోడ్డు వేయించడంలో అధికారులు కూడా అలసత్వంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో గణేశ్ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాలను నిమజ్జనానికి ఇక్కడికి తీసుకువస్తుంటారు. రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో నిమజ్జనానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని మండపాల నిర్వాహకులు వాపోతున్నారు. తక్షణమే బ్రిడ్జిపై నుంచి రహదారిని ఏర్పాటు చేసి నిమజ్జనానికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తక్షణమే కాంట్రాక్టర్, అధికారులు వెంటనే పనులు పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మండపాల నిర్వాహకులు, ప్రజలు కోరుతున్నారు.

డివిజన్‌లో ఘనంగా చివరి శ్రావణ మాసోత్సవాలు

● భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ● పలు ఆలయాల్లో కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు



బోర్లం ఆది బస్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు.. పిట్లంలో వేంకటేశ్వర కల్యాణం

బాన్సువాడ: డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, పెద్దకొడప్‌గల్, బిచ్కుంద, పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలలోని ప్రజలు శ్రావణమాసం చివరి సోమవారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయాల్లో పంచామృతాభిషేకాలు, అర్చనలు, అభిషేక కార్యక్రమాలునిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల కోసం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. బాన్సువాడ మండలంలోని సోమలింగేశ్వర ఆలయం, ఆది బస్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకకార్యక్రమాలు చేపట్టారు. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. బోర్లం ఆదిబసవేశ్వర ఆలయంలో అర్చకులు శ్రీధర్‌మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలుచేపట్టారు. ఆలయ పీఠాధిపతి సోమయప్ప స్వామిజీని గ్రామ నాయకులు పూలదండతో ఘనంగా సన్మానించారు.

బిచ్కుందలో సహస్ర లింగార్చన

బిచ్కుంద: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో సహస్ర లింగార్చన పూజలు చేశారు. 11జంట దంపతులతో హైదరాబాదు నుంచి వచ్చిన ప్రణీత్‌శర్మపంతులు మహాపాశుత హోమం చేయించారు. సాయంత్రం 4 గంటలకు 108మట్టి శివలింగాల ప్రతిమలు తయారు చేసి దంపతులతో సహస్ర లింగార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ పూజారి గజానన్‌జోషి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు.

పిట్లంలో వేంకటేశ్వర కల్యాణం

పిట్లం: మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో లక్ష్మీవేంకటేశ్వరులకు కల్యాణం, పువ్వులు, కుంకుమార్చనలు, అభిషేకాలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం గోవింద నామాల పఠనం, సుప్రభాత సేవా, భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు.

రామలింగేశ్వర గుట్టపై..

చిన్నకొడప్‌గల్ పంచాయతీ పరిధిలో గల రామలింగేశ్వర గుట్టపై పరమశివునికి ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, అన్నపూజ, ఆకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

బీర్కూర్ మండలంలో..

బీర్కూర్: హిందువులకు పరమ పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా నెల రోజులుగా బీర్కూర్, నసురుల్లాబాద మండలాలలోని ఆలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. ఇదిలా ఉండగా శ్రావణమాసంలోని శ్రావణసోమవారం ఆఖరిరోజు కావడంతో దుర్కి శివారులోని సోమలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటేత్తారు. శివలింగానికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా బీర్కూర్‌లోని జోడులింగేశ్వర ఆలయం, మైలారం శివారులోని శ్రీరాజరాజేశ్వర ఆలయం, బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానం, దత్తాత్రేయ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సోమలింగేశ్వర ఆలయంలో ఆర్డీవో రాజేశ్వర్ సతీసమేతంగా విచ్చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఇంటర్వ్యూ

రైతు సమగ్ర సర్వే కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నాం



రజని, వీఆర్వో, ఇబ్రహీంపేట్

ఆంధ్రజ్యోతి: మీరు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్నాయి ?

వీఆర్వో: ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను. అలాంటి ఆరోపణలు అవాస్తవం. నా పరిధిలో ఇబ్రహీంపేట్, రాంపూర్, సింగరాయిపల్లి గ్రామాలు వస్తాయి.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో సాదాబైనామా దరఖాస్తులు ఎన్నివచ్చాయి?

వీఆర్వో: 136మంది రైతులు సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇబ్రహీంపేట్‌లో86, రాంపూర్‌లో45, సింగరాయిపల్లిలో ఐదుగురు దరఖాస్తు చేసుకున్నారు. విచారణ పూర్తి చేశాం.

ఆంధ్రజ్యోతి: దళితులకు ఎన్ని ఎకరాల భూపంపిణీ చేశారు ?

వీఆర్వో: రాంపూర్ గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు 4ఎకరాల భూమిని పంపిణీ చేశాం. 12ఎకరాల భూమిని గుర్తించాం. త్వరలోనే పంపిణీ చేస్తాం.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే ఎంత మేరకు పూర్తి చేశారు.? ఇంకా ఎంత మంది రైతుల వివరాలు నమోదు చేయాలి?

వీఆర్వో: గ్రామాల్లో రైతు సమగ్ర సర్వే కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. పట్టా పాసుపుస్తక జిరాక్సు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సు, రెండు ఫోటోలు, ఆధార్‌కార్డు జిరాక్సులు సమర్పించాలి.

లెన్స్ స్టోరీ

అధ్వానంగా రహదారి



బురదమయంగా ఉన్న పరిసరాలు

పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం గేట్ ఎదుట పూర్తిగా బురద మయంగా మారింది. భవనంలోకి వచ్చి పోయే వాహనాలు, ప్రజలు బురదలోనుంచి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు కూడా బురదలో వెళ్లాల్సివస్తోంది ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు బురదను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

(-బాన్సువాడ)

శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

● డీఎస్పీ నర్సింహారావు


బీర్కూర్: వినాయకచవితి, బక్రీద్ పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ నర్సింహారావు పేర్కొన్నారు. సోమవారం బీర్కూర్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన సీఐ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇటీవల జరిగిన సంఘటనల గురించి, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై సీఐ, ఎస్‌ఐలతో చర్చించారు. క్రైం రేటు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే దానిపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులు, ముస్లీంలు శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ మూడు నెలలకొకసారి పోలీస్‌స్టేషన్‌లను సందర్శిస్తానని ఇందులో భాగంగానే బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించినట్లు ఆయన తెలిపారు. బీర్కూర్ ఎస్సై పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ రాజ్‌భరత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పీఎస్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ

చురుకుగా కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు

బీర్కూర్: బీర్కూర్, నసురుల్లాబాదు మండలాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మండల వైద్యసిబ్బంది సందర్శించి విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేస్తున్నారు. ఈ కార్యక్రమం బీర్కూర్ మండలంలో చురుకుగా కొనసాగుతుంది. సోమవారం బీర్కూర్, నసురుల్లాబాదు మండలాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి దిలీప్‌కుమార్, సూపర్‌వైజర్ నీలవేణి, కృష్ణవేణి, సిహెచ్‌వో సత్యనారాయణ, ఏఎన్‌ఎం లు ఆస్మా, ఉమా, ఆశా వర్కర్లు, రాహీల్ హస్సేన్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు టీకాలు వేస్తున్న దృశ్యం

మేనూర్‌లో క్షేత్రసహాయకుడి తొలగింపు

మద్నూర్: మండలంలోని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మేనూర్ క్షేత్రసహాయకుడు మహ్మద్‌గౌస్‌ను తొలగించినట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. గ్రామాల్లోని ఆయన పరిధిలో గల మేనూర్ గ్రామపంచాయతీ పరిధిలో కూలీలకు పనులు కల్పించకపోవడం, మండలస్థాయి సమీక్షా సమావేశాలకు హాజరుకాకపోవడంపై, అధికారుల ఆదేశాలను పాటించకపోవడంతో విధుల నుంచి తొలగించడం జరిగినట్లు తెలిపారు. ఆయనను విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు ఆయన వెల్లడించారు.

ఇంటర్వ్యూ

కాల్వ మరమ్మతు పనులు జరుగుతున్నాయి



రాజ్‌కమల్, జేఈ, కౌలాస్‌నాలా ప్రాజెక్టు

ఆంధ్రజ్యోతి: కౌలస్‌నాలా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం ఎంత? ప్రస్తుతం ఎంత నీటిమట్టం ఉంది ?

జేఈ: ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 458మీటర్లు ఉంది. ప్రస్తుతం 455.10 మీటర్లు ఉంది.

ఆంధ్రజ్యోతి: ఏడూర్ ప్రాజెక్టును పరిశీలించారా ?

జేఈ: ఏడూరు ప్రాజెక్టు పరిశీలించాం. ఖరీఫ్, రబీకి నీరు ఇవ్వవచ్చా లేదా పరిశీలించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: రబీ పంటలకు నీరు ఇస్తారా? లేదా?

జేఈ: వర్షాలను బట్టి ప్రాజెక్టు నిండితే నీరు ఇస్తాము.

ఆంధ్రజ్యోతి: కాలువ మరమ్మతు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి?

జేఈ: పనులు జరుగుతున్నాయి. త్వరలో పూర్తి చేస్తారు. రూ. 5కోట్ల 35లక్షల నిధులతో కాలువ పనులు జరుగుతున్నాయి. 90శాతం పనులు పూర్తయ్యాయి. రూ. 5లక్షల పనులు చేయాల్సి ఉంది.

లెన్స్ స్టోరీ

మూలన పడిన కేఎన్‌పీ జీపు



ప్రాజెక్టు వద్ద వృథాగా ఉన్న వాహనం

జుక్కల్ మండలంలోని కౌలస్‌నాలా ప్రాజెక్టుకు సంబంధించిన జీపు మూలన పడింది. దీంతో ప్రాజెక్టును పరిశీలించడానికి సంభందింత అధికారులు ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను తిరిగి పరిశీలించడానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడినపప్పుడు ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే కష్టంగా ఉంది. ప్రాజెక్టు వెళ్లాలంటే అధికారులు నడుచుకుంటు వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధింత శాఖాధికారలు స్పందించి ప్రాజెక్టును పరిశీలించడానికి జీపునకు మరమ్మతులు చేయాలని అధికారులు కోరుతున్నారు. (-జుక్కల్)

జుక్కల్ బస్టాండును బాగు చేసేది ఎప్పుడు?



అధ్వానంగా ఉన్న ప్రయాణ ప్రాంగణ పరిసరాలు.. బస్టాండు భవన పైకప్పు పెచ్చులూడుతున్న దృశ్యం

జుక్కల్: మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండును బాగుచేసేది ఎప్పుడు అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణ ప్రాంగణం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. బస్టాండులో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాకు, రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న జుక్కల్ మండలానికి ప్రతీరోజు వందల సంఖ్యలో మహారాష్ట్ర, కర్నాటకకు చెందిన ప్రయాణికులు రాకపోకల కోసం జుక్కల్ ఆర్టీసి బస్టాండుకు వస్తూ ఉంటారు. ఉమ్మడి రాష్ట్రంలో 1895సంవత్సరంలో ఈ బస్టాండును నిర్మించారు. ఇప్పటికి 22ఏళ్ల అవుతున్న ఎలాంటి మరమ్మతులు లేవు. దీంతో బస్టాండు శిథిలావస్థకు చేరుకుంది. ప్రయాణికులకు బస్టాండులో కూర్చోడానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో నిలబడి ఉంటున్నారు. బస్టాండు పైకప్పు శిథిలావస్థకు చేరడంతో పెచ్చులూడి పడుతున్నాయి. షాపింగ్‌కాంప్లెక్స్ గోడలకు పగుళ్లు వచ్చి అధ్వానంగా మరాయి. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. దీంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. బస్టాండులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలనీ ప్రయాణికులు కోరుతున్నారు.

నిధుల మంజూరు.. సాగని పనులు..

ఎంపీ కోటలో రూ. 5లక్షల నిధులు బస్టాండుకు మంజూరు చేశారు. మరమ్మతులు చేపట్టాల్సిన గుత్తెదారులు పనులు చేయ్యకుండా వదిలివేశారు. నామమాత్రంగా ముళ్ల పొదలు పనులుచేసి చేతులు దులుపుకున్నారు. ప్రయాణికుల కనీస సౌకర్యాలను అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బస్టాండ్ మరమ్మతులపై ఆర్టీసి అధికారులు దృష్టి సారించాలనీ ప్రయాణికులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన డీసీఎం

● రాకపోకలకు తీవ్ర అంతరాయం

పిట్లం: పిట్లం - బాన్సువాడ రహదారిపై సోమవారం ఉదయం సిద్దాపూర్ గ్రామసమీపాన నూతనంగా నిర్మించిన కల్వర్టుపై డీసీఎం వ్యాన్ చెడిపోయి నిలిచిపోయింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతీనిత్యం బస్సులు, లారీలు, ఇతర వాహనాలు వందలకొలది ప్రయాణించే ఈ రహదారిపై ఉదయం డీసీఎంవాహనం నిలిచిపోవడంతో వాహనదారులు తమ వాహనాలను నిజాంసాగర్ మీదుగా మళ్లించాల్సి వచ్చింది. మరమ్మతుల అనంతరం డీసీఎంవ్యాన్ రహదారిపై నుంచి తొలగించడంతో రాకపోకలు కొనసాగాయి.



రోడ్డు మధ్యలో నిలిచిపోయిన వాహనం

భక్తిశ్రద్ధలతో ఎడ్లపొలాల అమావాస్య పండుగ

మద్నూర్: మండలంలో రైతులు పొలాల అమావాస్య పండుగను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పొలాల అమావాస్యను బసవన్నల పండుగగా జరపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. శ్రావణమాసంలో చివరి అమావాస్య రోజున ఈ పండుగను జరుపుకుంటారు. రైతులు తమ వద్ద ఉన్న పశువులకు వ్యవసాయ పనులు పెట్టకుండా వాటిని పూజిస్తారు. వాటికి పటిక బెల్లంతో తయారు చేసిన పానకం తాగించారు. బసవన్నల పండుగ కావడంతో వాటిని అలంకరించారు. సాయంత్రం గ్రామంలో ఉన్న రైతులందరు తమ పశువులను బస్టాండు వద్ద ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు తీసుకు వచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణ చేయించారు. గోవుకు, ఎద్దులకు కలిపి వివాహం జరిపించారు. పూజలు, వివాహాలు అయిన తరువాత తమ కటుంబసభ్యులతో పాటు చుట్టుపక్కల వారితో కలిపి సహపంక్తి భోజనాలు చేశారు .

జుక్కల్ మండలంలో..

జుక్కల్: మండలంలోని అన్ని గ్రామాలలో పొలాల అమావాస్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఎడ్లను ముస్తాబు చేసి బెల్లం పానకం తాగించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో హనుమాన్ మందిరం చుట్టు ప్రదక్షిణలు చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బొల్లిగంగాధర్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నీలుపటేల్, బాలు, లక్ష్మన్‌గౌడ్,పురుషోత్తం, వెంకట్‌గౌడ్, సర్పంచ్ సుంకరి వెంకటి, విఠల్, సర్పంచ్ వెంకట్‌రమణ సూర్యగొండ తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో బసవన్నలను తిప్పుతున్నరైతులు

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

● ఉప తహసీల్దార్‌కు రైతుల వినతి

మద్నూర్: మండలంలో రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెసరా, మినుము పంటలను నష్టపోయాయని నష్టపోయిన పంటకు పరిహారం అందజేయాలని అఖిలభారతీయ రైతుకూలీ సంఘ రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం మండల రైతులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఉప తహసీల్దార్ ప్రమోద్‌కు వినతిపత్రం సమర్పించి ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. మండలంలో ఈ ఏడాది రైతులు 10వేల ఎకరాలలో పెసరా, మినుము పంటలు వేశారని, పంట చేతికొస్తున్న వేళ అకాల వర్షంతో పంటలు నష్టపోయాయని, సర్వే చేయించి రైతులకు ఎకరానికి 10వేల నష్టపరిహారం అందేవిధంగా చూడాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కిషన్, హన్మంత్, మష్ణాజీ, గంగామణి, సురేశ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బీర్కూర్ మార్కెట్ యార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతాం

● గుంటూరు మిర్చి మార్కెట్ యార్డును సందర్శించిన ఏఎంసీ పాలకవర్గం

బీర్కూర్: వ్యవసాయ మార్కెట్ యార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఏఎంసీ చైర్మెన్ పెర్కశ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులోని మిర్చియార్డును బీర్కూర్ ఏఎంసీ పాలకవర్గ సభ్యులు సందర్శించారు. మార్కెట్‌యార్డు గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారితో సమావేశమై మార్కెట్‌యార్డు అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మెన్ పెర్కశ్రీనివాస్ మాట్లాడుతు ప్రతీ సంవత్సరంలాగే ఈ ఏడు కూడా పాలకవర్గ సభ్యులతో స్టడీ టూర్‌కు గుంటూరుకు వెళ్లామని అన్నారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిబాటలో నడుస్తున్న మార్కెట్ యార్డులను సందర్శించి వాటి పనితీరును పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గుంటూరు మార్కెట్ యార్డును సందర్శించి ఆ యార్డు అభివృద్ది చెందిన విధానం గురించి అక్కడి అధికారులతో సమావేశమై తెలుసుకున్నామని ఆయన తెలిపారు. ఈ పర్యాటనలో కో-ఆప్షన్ మెంబర్ మాజిద్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలకవర్గ సభ్యులు

నిజాంసాగర్‌లో ఎంఆర్ టీకాల కార్యక్రమం

నిజాంసాగర్: మండలంలోని నడిమి తండా, గాలిపూర్, మగ్దంపూర్, సింగితం, తెల్గపూర్, అవుసుల తండా, కోనతండా, జర్పుల తండాల్లో సోమవారం మీజిల్స్, రూబెల్లా టీకాలను పిల్లలకు వైద్యాధికారి నాగయ్య టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతు తట్టు, రూబెల్లా వ్యాదుల నివారణ కోసం ప్రభుత్వం టీకాల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఒక్క టీకాతో రెండు ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో కాంతయ్య, మోతిరాం, ఆరోగ్యకార్యకర్తలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేవైఎం ఆధ్వర్యంలో వర్క్‌షాప్

మద్నూర్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్యసమాజ్‌లో నేడు బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపటేల్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని యువకులు బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు వర్క్‌షాప్‌కు హాజరు కావాలని ఆయన కోరారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1

అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3

అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38

అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

దరఖాస్తు ఫీజు: రూ.300

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.

విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.

సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17

పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్

పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి

ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16

ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23

వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 224

విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20

దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29

వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం -------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) 1 Ω = 10^{10} ab Ω బి) 1 Ω = 10^{8} ab Ω
సి) 1 Ω = 10^{9} ab Ω డి) 1 Ω = 10^{7} ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^{5} J బి) 36 x 10^{5} ev
సి) 36 x 10^{6} J డి) 36 x 10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు


21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) B = uH

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ
2) సి	10) డి	18) బి
3) బి	11) బి	19) సి
4) ఎ	12) డి	20) బి
5) డి	13) సి	21) బి
6) బి	14) బి	22) బి
7) బి	15) ఎ	23) ఎ
8) ఎ	16) బి	24) ఎ

25) సి	34) బి	43) డి
26) బి	35) సి	44) సి
27) సి	36) బి	45) బి
28) డి	37) సి	46) ఎ
29) సి	38) ఎ	47) ఎ
30) బి	39) సి	48) బి
31) బి	40) బి	49) సి
32) సి	41) డి	50) బి
33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org



జడ్పీకి నిధుల్లేవ్ !

● మండలాలకు గ్రాంట్లు లేవు.. ● నిలిచిపోయిన బీఆర్‌జీఎఫ్ నిధులు

నిజామాబాద్, ఆంధ్రజ్యోతి : జడ్పీ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు గడిచిపోయింది. నిధులు లేవు. బడ్జెట్ లేదు. వచ్చే ఆదాయం లేదు. కేంద్రం నిధులు నిలిచిపోయాయి. జడ్పీకి ఎన్నికైన ప్రజాప్రతినిధులు మండల స్థాయిలో పనులు చేసే పరిస్థితి లేదు. రూపాయి ఖర్చు పెట్టేందుకు డబ్బులు లేవు. చివరకు ఎమ్మెల్యేలు, ఎంపీల చుట్టూ తిరిగి నిధులు మంజూరు చేసుకునే పరిస్థితి జడ్పీటీసీలకు ఏర్పడింది. నిధులు లేక వచ్చే పన్నులు రాక జడ్పీ చైర్మన్ సైతం జిల్లాలో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. పోయిన చోటల్లా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఆయన ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. చివరకు జెడ్పీకి సాధారణంగా వచ్చే స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ నిధులను కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఖాతాలో జమ అవుతున్న జెడ్పీకి మాత్రం కేటాయింపులు చేయడం లేదు. నిజామాబాద్ పూర్వ జిల్లాల పరిధిలో ఎన్నికలు జరిగాయి. జిల్లా విభజనకు ముందు ఉన్న 36 మండలాలకు జెడ్పీటీసీలను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీఆర్‌జీఎఫ్ నిధులను నిలిపివేసింది. నేరుగా గ్రామ పంచాయతీలకే కేంద్రం నిధులను అందిస్తుంది. జెడ్పీ, మండలాలకు ఎలాంటి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జెడ్పీలకు ఎలాంటి నిధులను కేటాయించడం లేదు. సాధారణ ఖర్చులకు కూడా జెడ్పీలో వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడేళ్లలో 13, 14 ఆర్థిక సంఘం నిధుల్లో కూడా జెడ్పీకి కేటాయించ లేదు. నిధులు మంజూరు చేయలేదు. మూడేళ్ల జెడ్పీ పదవులను పూర్తి చేసిన జెడ్పీటీసీలు కూడా ప్రస్తుతం నిరాశలో ఉన్నారు. గతంలో జెడ్పీటీసీగా ఎన్నికైన వారు ప్రతీ సంవత్సరం జెడ్పీకి వచ్చే బీఆర్‌జీఎఫ్, ఆర్థిక సంఘం నిధులు, సీనరేజ్ నిధులతో సంవత్సరానికి కనీసం ఆయా మండలాల్లో 50లక్షలకు పైగా పనులు చేసేవారు. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇచ్చే ఫండ్‌ల ద్వారా మరిన్ని పనులు చేసేవారు. ఇప్పుడు జిల్లాలో ఆ పరిస్థితి లేదు. జిల్లా విభజన చేసిన నిధులను మాత్రం జెడ్పీకి ఇప్పటి వరకు కేటాయించలేదు. నిధులు కూడా రాలేదు. ఎన్నోసార్లు జెడ్పీటీసీలు, ఎంపీపీలు జెడ్పీ సమావేశంలోనే తీర్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్రానికి కూడా మంత్రి కేటీఆర్ ద్వారా విన్నవించారు. కాని మార్పు రాలేదు. జెడ్పీకి నిధుల కేటాయింపు జరగలేదు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం కూడా జెడ్పీల కోసం నిధులను కేటాయించడం లేదు. నిధులు రాకపోవడం వల్ల పలు సమావేశాల్లో జెడ్పీటీసీలు, ఎంపీపీలు తమ నిరసనలు తెలియజేస్తున్నారు. జెడ్పీకి వచ్చే సాధారణ సీనరేజ్ నిధులను ఇచ్చిన కొంతమేర ఆయా మండలాల్లో పనులు చేసే అవకాశం ఉంటుంది. నిజామాబాద్ జెడ్పీకి సీనరేజ్ కింద గతంలో ప్రతి సంవత్సరం 5 నుంచి 7 కోట్ల వరకు వచ్చేది. వీటితో పాటు స్టాంప్ డ్యూటీ కింద ప్రతి మూడు నెలలకొకసారి 15 లక్షల నుంచి 20 లక్షల వరకు నిధులు వచ్చేది. సంవత్సరానికి 80లక్షల వరకు స్టాంప్ డ్యూటీ నిధులు జెడ్పీ ఖాతాలో జమ అయ్యేది. వీటితో పాటు వివిధ ఆర్థిక సంఘాల నిధుల కింద సుమారు 5 నుంచి 10 కోట్ల రూపాయల వరకు వచ్చేది. ఇవేకాకుండా బీఆర్‌జీఎఫ్ కింద 20 నుంచి 30 కోట్ల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేవి. ఇవన్నీ ఒకేసారి ఆగిపోవడంతో జెడ్పీ పరిధిలో ఏ పనులు చేయలేని పరిస్థితుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇదే పరిస్థితి రాష్ట్రంలోని అన్ని జెడ్పీల పరిధిలో ఉంది. చివరకు స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ నిధులతో పాటు ప్రభుత్వం కొన్ని నిధులను జెడ్పీకి విడుదల చేస్తే మండల పరిధిలో ఎంతో కొంత పనిచేసే అవకాశం ఉంటుందని ఆయా జెడ్పీటీసీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మొత్తం నిధులు ఆగిపోవడంతో జెడ్పీ వ్యవస్థనే నిర్వీర్యం అయిపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రజల ఓట్లతో వారి నమ్మకంతో ఎన్నికైన తమకు ఏం చేయలేని పరిస్థితి ఎదురైందని వారు వాపోయారు. జిల్లా పరిషత్ వ్యవస్థ నిర్వీర్యం అవుతే గ్రామస్థాయిలో పనిచేసే అవకాశం లేకుండా పోతుందని పలువురు జెడ్పీటీసీలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే జెడ్పీకి, మండల పరిషత్‌లకు నిధులు కేటాయించాలని వారు కోరుతున్నారు. గత మూడేళ్లుగా ఎలాంటి నిధులు జెడ్పీకి రాలేదని జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు తెలిపారు. గ్రామాల్లో పనుల కోసం ఎలాంటి మంజూరు ఇవ్వలేకపోతున్నామని ఆయన తెలిపారు. చివరకు గ్రామాలు తిరగలేకపోతున్నామని ఆయన అన్నారు. జెడ్పీకి వచ్చే నిధులు యదాతథంగా వస్తే అందరూ పనిచేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల వల్లనే స మస్యలు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు.

రుబెల్లా వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● డీఎంఅండ్‌హెచ్‌వో మధుశ్రీ



గుండారంలో రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డీఎంఅండ్‌హెచ్‌వో

కామారెడ్డి రూరల్, తాడ్వాయి: : రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పకుండా వేయించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మధుశ్రీ అన్నారు. సోమవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి చైతన్య విద్యానికేతన్ పాఠశాలతో పాటు,రాజంపేట మండలం గుండారం ఉన్నత పాఠశాలలో, సిద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఆమె సోమవారం రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందరు ఈ వ్యాక్సినేషన్ వినియోగించుకోవాలన్నారు. తొమ్మిది నెలల వయస్సు గల పిల్లల నుంచి 15 సంవత్సరాల వయస్సులో పిల్ల లందరికి వ్యాక్సినేషన్ తప్పని సరిగా ఇప్పించుకోవాలన్నారు. ప్రతీ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. మండలంలో మొత్తం 12,089 మంది పిల్లలకు వ్యాక్సినేషన్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగా పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో, అనంతరం తప్పిపోయిన పిల్లలందరికి ఇంటింటికి తిరుగుతూ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఇంక ఎవరైన తప్పిపోయిన వారు ఉన్నట్లయితే వారి జాబితాను ప్రత్యేకంగా తయారు చేసి మరో దపా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. వ్యాక్సినేషన్ చేయించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడవద్దన్నారు. ఎమైన ఇబ్బందులు ఏర్పడినట్లయితే వెంటనే వైద్యులు ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తారన్నారు. కరస్పాండెంట్ ఆనంద్‌రావుతో పాటు ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెవెన్యూను వ్యవసాయ శాఖలో కలిపితే ఊరుకునేది లేదు

రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మఠం శివశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు మఠం శివశంకర్

కామారెడ్డి రూరల్ : రెవెన్యూ శాఖను వ్య వసాయ శాఖలో విలీనం చేస్తామనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మఠం శివశంకర్ హెచ్చరించారు. సోమవారం కామారెడ్డిలోని ఈఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన జిల్లా రెవెన్యూ ఉద్యోగులు, తహసీల్దార్లు, వీఆర్వోలు, వీఆర్ఏల సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ శాఖ అంటే మట్టి శాఖ అని, ఈ మట్టి శాఖలో తమను కలిపేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ఈ మట్టిలో కలవడం కంటే ఏ మట్టిలో కలవడానికైనా సిద్ధమేనన్నారు. ఇంతవరకు 1984 నుంచి మొదలుకొని ఇప్పటి వరకు రెవెన్యూ శాఖతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ బాగుపడలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం దృష్టిలో రెవెన్యూ శాఖలో పూర్తిగా అవినీతి చోటు చేసుకుందనే అపోహతోనే దీనిని వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. 1984లో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేయడంతో అప్పటి నుంచి ఇప్పటివరకు సరైన రెవెన్యూ రికార్డులు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. మళ్లీ ఇప్పుడు వ్యవసాయ శాఖలో విలీనం చేస్తే రైతులకు మరిన్ని ఇబ్బందులు తప్పవన్నారు. తమ స్వార్థం కోసం ప్రభుత్వాలు రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గ్రామాల్లో అన్ని శాఖలకు కార్యాలయాలు, భవనాలు ఉంటే రెవెన్యూ శాఖకు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. అయినా గ్రామల్లోని రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తామే ముందంజలో ఉన్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ఎవరూ డబ్బులు తీసుకోవడం లేదన్నారు. కొంత మంది బ్రోకర్లు కార్యాలయాల వద్ద ఉంటూ ప్రజల వద్ద డబ్బులు తీసుకుంటున్నారన్నారు. ఇది తామేనని నిందలు వేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ చార్టర్‌లో కంటే ముందుగానే తాము ప్రజలకు 95 శాతం సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖలో రెవెన్యూను కలపవద్దని ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలిసి విన్నవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సమావేశపు హాల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరిగె ఉపేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు, రాజన్న, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మోతీసింగ్, జిల్లా తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడు అమీన్‌సింగ్, ఉపాధ్యక్షుడు బాసిత్, వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏడీ నర్సింహారెడ్డి, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి హన్మాండ్లు, వెంకటేశం, ప్రభు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్ పీహెచ్‌సీలో శిశువు మృతి

● తల్లి పరిస్థితి విషమం ● వైద్యుల నిర్లక్ష్యమే కారణం : కుటుంబీకులు



మృతి చెందిన శిశువు

బీర్కూర్ : బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యానికి ఓ శిశువు మృతి చెందింది. తల్లి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం ఆమె నిజామాబాద్ ఏరియా ఆసుపత్రిలో చిక్సిత పొందుతుంది. మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన బర్ల హన్మండ్లు భార్య శ్రావణికి ఆదివారం ఉదయం పురిటినొప్పులు బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సిబ్బంది శ్రావణిని పరీక్షించి సాయంత్రం 4 గంటల వరకు ఆసుపత్రిలోనే ఉంచారు. కాగా శ్రావణి కుటుంబ సభ్యులు శ్రావణి ఆరోగ్యం పట్ల ఆందోళన చెంది, ఆమెను బాన్సువాడ ఆసుపత్రికి తీసుకవెళ్తామని వైద్యసిబ్బందిని కోరారు. అలాంటి అవసరం ఏమీ లేదని శ్రావణికి సాధారణ ప్రసవమే జరుగుతుందని వైద్య సిబ్బంది కుటుంబ సభ్యులతో తెలిపారు. రాత్రి 11గంటల సమయంలో మనొప్పులు తీవ్రమయ్యాయి. స్టాఫ్ నర్సు కవిత శ్రావణి ఆరోగ్యం పట్ల ఆందోళన చెంది సూపర్‌వైజర్ నీలవేణికి ఫోన్‌చేసి సమాచారం అందించారు. ఆమె ఆసుపత్రికి చేరుకుని శ్రావణిని పరిక్షీంచారు. సోమవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో శ్రావణికి ప్రసవం చేస్తుండగా బిడ్డ మెడలో పేగులు తట్టుకుని ఉండడంతో ప్రసవం కష్టతరమైంది. చివరకు బిడ్డకు జన్మనిచ్చింది. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్ల బిడ్డ మృతిచెందింది. ఇది ఇలా ఉండగా వైద్యసిబ్బంది బిడ్డమృతి చెందిన విషయాన్ని దాచిపెట్టి బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని హడావుడి చేసి అంబులెన్స్‌లో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శిశువును పరీక్షించి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. కొద్ది సేపట్లోనే శ్రావణి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను సహితం అంబులెన్సులో వైద్య సిబ్బంది బాన్సువాడకు తరలించారు. శ్రావణికి ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పెద్ద ఆపరేషన్ అవసరం లేకుండానే సాదారణ కాన్పు చేస్తామని తమను నమ్మించి , తమ బిడ్డ ప్రాణాలు తీశారని హన్మండ్లు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రావణిని బాన్సువాడకు తీసుకెళ్తానని వైద్యులను బతిమిలాడినా తన మాట వినలేదని వాపోయాడు. చివరకు పరిస్థితి విషమించి తన బిడ్డ ప్రాణాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భార్య పరిస్థితి విషమంగా ఉందని వాపోయాడు. దీనంతటికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.